
2లో...

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 02, డిసెంబర్ 2022 16 పేజీలు





# మాట నిలబెట్టుకుంటాం




**మునుగోడు, ప్రభాతవార్త**
**ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రూ. 1544 కోట్లతో రాబోయే 6-7 నెలల కాలంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నట్లు రాష్ట్ర మున్సిపల్, పట్టణాభివృద్ధి, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ప్రకటించారు. గురువారం రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా సమీక్షా సమావేశంలో ఆయన మంత్రులు వేముల ప్రశాంత్‌రెడ్డి, సత్యవతిరాథోడ్, ఎర్రబెల్లి దయాకర్‌రావుతో కలిసి మండల కేంద్రంలో నిర్వహించిన అభివృద్ధి సమీక్షా సమావేశంలో మాట్లాడారు.**

పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి, పరిశ్రమలు, గ్రామీణాభివృద్ధి, ఉపాధిహామీ, విద్యుత్, మిషన్ భగీరథ, రోడ్లు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, గిరిజన సంక్షేమం, మహిళా శిశు సంక్షేమం, నీటి పారుదల తదితర అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల మీద సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మున్సిపాలిటీ అభివృద్ధికి రూ. 334 కోట్లు, రోడ్ల అభివృద్ధి కోసం రూ. 402, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి కోసం రూ. 700, గిరిజన సంక్షేమం కోసం రూ. 100, విద్యుత్ సబ్‌స్టేషన్లకు రూ. 8 కలిపి మొత్తం రూ. 1554 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. అంతే కాకుండా వివిధ శాఖల ద్వారా ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 12 నియోజకవర్గాల్లో వేల కోట్ల రూపాయలతో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. అదే విధంగా మునుగోడు నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి రూ. 100 కోట్లతో రెడ్ల అభివృద్ధి, రూ. 175 కోట్లతో గ్రామీణాభివృద్ధి, రూ. 30 కోట్లతో చండూరు మున్సిపాలిటీని, రూ. 50

- జిల్లాలో సర్వతోముఖాభివృద్ధి
- ఉమ్మడి జిల్లాను సమర్థవంతమైన నాయకత్వంలో కొత్త పుంతలు తొక్కిస్తాం
- జిల్లాలో పెండింగ్ పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించాం
- జిల్లాలోని 12 నియోజకవర్గాలు టిఆర్ఎస్ వశమయ్యాయి : మంత్రి కేటీఆర్

---

**బొమ్మలరామారం, ప్రభాతవార్త :**
ఒకప్పుడు.. రాజుల సొమ్ము రాళ్లపాలు అనే సామెత ఉండేది అది కాస్త ఇప్పుడు రాళ్ల సొమ్ము దళారుల పాలు అన్న చందంగా తయారైంది. మండల పరిధిలో క్రషర్‌ల పేరుతో కొండను సైతం పిండిని చేస్తూ సహజ సంపదను తరలించుకుపోతున్నారు. గుట్టలు తరిగిపోతున్నాయి. లీజుల పేరిట సాగుతున్న కంకర క్వారీల అక్రమాల పర్వంలో సహజ సంపద కనుమరుగై పోతుంది. నిబంధనలకు తూట్లు పొడుస్తూ ప్రభుత్వానికి రావాల్సిన రాయల్టీకి భారీగా గండి కొడుతున్నారు. కంకర క్రషర్‌ల ద్వారా అక్రమదారులు కాసుల వేట సాగిస్తున్నా అధికారులు చూసి చూడనట్లు వెళ్తున్నారు. రాత్రి, పగలు అనే తేడా లేకుండా

- భారీ మెటల్ బ్లాటింగ్‌లతో ఇళ్లకు పగుళ్లు
- నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న క్రషర్‌లు

# రాళ్ల సొమ్ముపై కన్నేసిన.. రాబందులు





# ఎడమ కాలువ కింద నారుమళ్లు సిద్ధం



**నడిగూడెం, ప్రభాతవార్త**
యాసంగి వరి సాగులో భాగంగా మండలంలోని రైతులు నారుమళ్లు సిద్ధం చేస్తున్నారు. డిసెంబర్ మాసం రావడంతో అదునులో యాసంగి వరి నాట్లు వేసేందుకు రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. సాగర్ ఎడమ కాలువ కింద, చెరువులు, వ్యవసాయ బావులు, బోర్ల కింద నారుమళ్లు సిద్ధం చేశారు. అదునులో వరి నాట్లు వేయాలనే ఉద్దేశ్యంతో రైతులు వ్యవసాయ పనులకు శ్రీకారం చుట్టారు. డిసెంబర్ నెలాఖరు నాటికి నాట్లు వేసే కార్యక్రమం ప్రారంభించి జనవరి రెండవ వారం నాటికి నాట్లు పూర్తి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుని రైతులు ముందుకు సాగుతున్నారు. కొందరు రైతులు వెదజల్లే పద్ధతిని అవలంబిస్తున్నారు. మరికొందరు రైతులు నారుమళ్లు పోస్తున్నారు. యాసంగి సీజన్ ప్రారంభమైనందున రైతుబంధు పథకం

# రాళ్లసొమ్ముపై రాబందులు

**(మొదటి పేజీ తరువాయి..)**

బారీ యంత్రాలతో బండరాళ్లను మెటల్ క్లాటింగ్ అనే పేరుతో బ్లాస్టింగ్ చేసి రాళ్ల గుట్టలను పిండి చెస్తున్నారు. ప్రభుత్వ క్వారీలను లీజుకు తీసుకుని వారు కొన్ని ఫీట్ల మందం అనుమతి ఇవ్వగా దానికంటే రెట్టింపు తవ్వకాలు చేస్తున్నారు. అడుగడుగున బ్లాస్టింగ్ పేరుతో బాంబులు పెడుతూ బారీ శబ్దానికి పక్కన ఉన్న ఊళ్లలో ఇల్లు పగుళ్లు వస్తున్నాయి. నిత్యం దీపావళి పండుగను గుర్తుచేసే విధంగా బాంబుల బ్లాస్టింగ్ జరుగుతుంది. బొమ్మలరామారం మండలంలో 25కు పైగా క్రషర్‌లు ఉన్నాయి. నిత్యం లక్షల టన్నుల సహజ సంపధ తరలించుకుపోతున్నారు. రాయల్టీ పేరుతో కొన్ని టన్నులకే ట్యాక్సీలు కడుతూ లెక్కతెలియని సహజ సంపధను పైసల రూపంలో దన్నుకుంటున్నారు. ఎంత మంది అధికారులు వచ్చినా, ప్రజా సంఘాల నాయకులు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. ఇండ్లకు బీటలువారుతూ శబ్దాలకు నిద్ర పట్టక భయాందోళనలో ప్రజలు బిక్కుబిక్కు మంటున్నారు. మండలంలోని పెద్దపర్వతాపురంలో 2 క్రషర్‌లు, రాంలింగంపల్లిలో 5 క్రషర్‌లు, మైలారంలో 3 క్రషర్‌లు, తిరుమలగిరిలో 3 క్రషర్‌లు, మర్యాలలో 1 క్రషర్, నాగినేపల్లిలో 2 క్రషర్‌లు, మండల కేంద్రంలో ఒక క్రషర్ ఉన్నాయి. ఈ క్రషర్‌ల ద్వారా దుమ్మూ దూళిలేచి పర్యావరణ కాలుష్యంతో పాటు చెట్లు అంతరించిపోయే విదంగా దుమ్ము,దూళి వస్తున్నా, జంతువులు సైతం అడవిలో బిక్కుబిక్కు మంటున్నాయి.

**అన్ని ఉల్లంగనలే...**

మండలంలో క్రషర్‌లలో గిరిజనుల నుండి లీజు పేరుతో పొందిన బడాబాబులు కంకర క్రషర్‌లను నిర్వహిస్తున్నారు. కంకర క్రషర్‌లు ఏర్పాటు చేసుకున్న కొందరు ఆ భూములతో పాటు లీజుకు తీసుకుని చుట్టుపక్కన ఉన్న క్వారీల్లో తవ్వకాలు చేయడం ద్వారా సమీప గ్రామాల్లో ప్రజలు బాంబుల బ్లాసింగ్ ద్వారా భయాందోళనకు గురవుతున్నారు. క్రషర్‌ల మిషన్‌ల నుండి కంకర తరలించుకుపోయే లారీలతో ప్రజల రవాణా కోసం వేసుకున్న బీటి రోడ్లు బారులు పడి నాషనమవుతున్నాయి. కంకర లారీల ద్వారా రోడ్డుపై పడే కంకరతో అటుగా వెళ్తున్న వాహనాలపై పడి ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయి. భూగర్భ గనుల శాఖ నుండి అనుమతులు తీసుకున్న తర్వాత రెవెన్యు సిబ్బంది అట్టి భూమిని మార్కింగ్ చేసి ఉన్నా అది ఉల్లంగించి ఎక్కడ పడితే అక్కడ పెద్ద పెద్ద మిషన్‌ల ద్వారా తవ్వకాలు సాగిస్తున్నారు. కొద్ది రోజుల్లోనే కొండలుసైతం పిండైపోతున్నాయి. చాలా చోట్ల కంకర క్రషర్‌లను రెన్యువల్ చేసుకోకున్నా, రెన్యువల్ అయ్యేంత వరకు కంకర తీస్తునే ఉన్నారు. వీటి వల్ల చుట్టుపక్కల గ్రామాల ప్రజల ఇండ్లు బీటలుబారుతున్నాయి. వ్యవసాయ బోర్లు ఎండిపోతున్నాయని బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దుమ్మూ ధూళితో పర్యావరణం దెబ్బతింటుందని క్రషర్ యజమానులు ఎక్కడ కూడా పర్యావరణ గ్రీన్‌కోర్ అనుమతులు తీసుకున్న దాఖలాలు లేవని ప్రజా సంఘాల నాయకులు అంటున్నారు. తవ్వకాలు చేయడం ద్వారా వేల సంఖ్యలో వృక్ష సంపద కనుమరుగవుతుందని వెంటనే అధికారులు చోద్యం చూడకుండా చర్యలు తీసుకోవాలని బాధిత ప్రజలు వాపోతున్నారు.

**క్రషర్‌ల నుండి మమ్మల్ని కాపాడండి..**

**ప్రజా సంఘాల నాయకులు మైలారం జంగయ్య**



క్రషర్‌ల నుండి తమ గ్రామాలను కాపాడాలని ప్రజా సంఘాల నాయకులు మైలారం జంగయ్య అన్నారు. క్రషర్‌ల పేరుతో బ్లాస్టింగ్ చేస్తూ ఇండ్లు బీటలువారుతున్నాయని అధికారులకు వ్రాత పూర్వకంగా ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడంలేదని రంగాపురం, పర్వతాపూర్, రామలింగంపల్లి గ్రామాల్లో ఉన్న క్రషర్‌ల ద్వారా ఇండ్లు బీటలువారుతున్నాయని, క్రషర్ నుండి నష్టపోయిన ఇండ్లను పరిశీలించిడానికి మండల నాయకులతో ఒకరోజు పర్యటన చేసి చూశామని తీవ్ర నష్టం కలుగుతుందని అధికారులకు ఫిర్యాదు చేశామని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి క్రషర్‌లపై పూర్తి విచారణ చేసి బ్లాస్టింగ్ నియంత్రన, నిబందనలకు విరుద్దంగా బ్లాస్టింగ్ చేయ్యోందన్నారు. త్వరగా చర్యలు తీసుకోకపోతే మండల వ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు.

# ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

**మఠంపల్లి డిసెంబర్ 01 ప్రభాతవార్త**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణ తంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట ్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సిం హమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎడమ కాలువ కింద నారుమళ్లు సిద్ధం చేస్తున్న రైతులు

**(మొదటి పేజీ తరువాయి..)**

కింద ప్రభుత్వం అందజేసే పైకం ఖాతాల్లో జమ చేయాలని పలువురు రైతులు కోరుతున్నారు. వానాకాలం వరి సాగు ఆశాజనంగా ఉండడంతో యాసంగి వరి సాగును అదునులో చేసి అధిక దిగుబడి పొందేందుకు రైతులు సమాయాత్తం అవుతున్నారు. అదునులో నాట్లు వేస్తే వరి పైర్లు అధిక వేడి నుండి రక్షణ పొంది ఆశించిన దిగుబడి పొందవచ్చని రైతులు అభిప్రాయపడుతున్నారు. రైతులు యాసంగి వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు.

# మాట నిలబెట్టుకుంటాం

**(మొదటి పేజీ తరువాయి..)**



కోట్లతో చౌటుప్పల్ మున్సిపాలిటీని అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. మునుగోడులో 100 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. చండూరుఎను రెవిన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. సంస్థాన్ నారాయణపురం మండలంలో ఒక గిరిజన పాఠశాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. అదే విధంగా కోటి రూపాయలతో బంజారా భవన్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. దండు మల్కాపురం వద్ద 100 ఎకరాల్లో 10 వేల మందికి ఉపాధి కల్పిస్తూ టాయ్ పార్కు ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. పట్టణీకరణ వేగంగా జరుగుతున్నందున పట్టణాభివృద్ధి ప్రణాళికా బద్ధంగా జరగాలనేది ముఖ్యమంత్రి కెసిఆర్ ఆలోచన అని, దీనికనుగుణంగా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన వ్యయంతో పనులు పూర్తి చేసుకోవాలని సూచించారు. గత 8 సంవత స్రాలలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని మున్సిపాలిటీలకు రూ. 454 కోట్లు ఖర్చు చేసి అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ఉమ్మడి జిల్లాలో నల్లగొండ అర్బన్ అథారిటీ, యాదాద్రి భువనగిరి జిల్లాలో వైటిడిఎ అథారిటీలతో పాటు 19 మున్సిపాలిటీలలో వచ్చే మార్చి 31లోగా అభివృద్ధి కార్యక్రమాలను ఒక లక్ష్యంతో పూర్తి చేసుకోవాలన్నారు. రాష్ట్రంలోని 142 మున్సిపాలిటీలలో పారిశుద్య కార్యక్రమాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించినందుకు 26 మున్సిపాలిటీలు స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డులు అందుకున్నాయని, దీనిని బట్టి దేశంలోనే మన మున్సిపాలిటీల పని విధానం తెలుసుకోవచ్చున్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి మున్సిపాలిటీలో ఒక్కటైనా వెజ్, నాన్‌వెజ్ మార్కెట్ ఉండాలని, వచ్చే మార్చి 31లోగా పూర్తి చేయాలని తెలిపారు. హైద్రాబాద్‌తో సహా రాష్ట్రంలోని 142 మున్సిపాలిటీలలో 1700లకు పైగా అర్బన్ నర్సరీలు పెట్టుకున్నామని, ఇందుకు 10 శాతం గ్రీన్ బడ్జెట్ వినియోగించుకుంటున్నామని, అవసరం ఉన్న చోట ఇంకా కొత్త నర్సరీలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఎన్ని పనులు మంజూర య్యాయి, ఎన్ని పనులు పూర్తి అయ్యాయి. పూర్తి కాని పనులను ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో ఎప్పటిలోగా పూర్తి చేసుకోవాలో నిర ్ణయించడానికి ఉమ్మడి జిల్లా అభివృద్ధి సంక్షేమ సమావేశం మునుగోడులో జరుపుకుంటున్నట్లు తెలిపారు. పల్లె సీమలు ప్రగతిలో పోటీపడుతు న్నాయని, పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమాల ద్వారా చేసిన పనులను ప్రజలకు వివరంగా తెలిసేలా చర్యలు తీసుకోవాలని, చేసిన ప్రగతిని ప్రజలకు వివరించాలని తెలిపారు. దేశంలో ఉపాధి పనుల కింద ఎక్కువ పనిదినాలను నిర్వహించింది తెలంగాణ రాష్ట్రమేనని, నిధుల విడుదలలో కేంద్రం ఎన్నో అవాంతరాలను సృష్టిస్తుందన్నారు. 2014 నుండి ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అభివృద్ధి ప్రారంభమైందని మంచినీటి, సాగు నీటి సమస్యలు తీర్చుకున్నామన్నారు. ఎనిమిదేళ్లలో ఉమ్మడి జిల్లాను సస్యశ్యామలం చేశామన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా మీద ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ఎంతో ప్రేమ ఉందని, ఇంటింటికి మంచినీరు అందించి ఫ్లోరోసిస్ అనేక బ్రహ్మరాక్షసిని కూకటి వేళ్లతో తొలగించారని, ఇందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. గృహనిర్మాణ శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో 907 కిలోమీటర్ల వెడల్పు గల సింగిల్ రోడ్డు పనులను డబుల్ రోడ్లుగా మార్చడం జరిగిందన్నారు. ఉమ్మడి జిల్లాలో రూ. 69.9 కోట్ల విలువ గల 70 రోడ్డు పనులు టెండర్ స్టేజిలో ఉన్నాయని, మునుగోడు నియోజకవర్గంలో 136 కిలోమీటర్లు సింగిల్ రోడ్లను డబుల్ రోడ్లుగా చేయడం జరిగిందని తెలిపారు. ఉమ్మడి జిల్లాలో 40 బ్రిడ్జి పనులు పూర్తి అయ్యాయని, 8 ఏళ్ల కాలంలో రాష్ట్రం మొత్తం మీద రోడ్ల మీద రూ. 20 వేల కోట్లు, భవనాలకు రూ. 5 వేల కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. చిట్యాల నుండి రామన్నపేట నుండి రోడ్డు వెడల్పు పనులకు నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. ప్రతి గ్రామం నుండి మండల కేంద్రానికి బిటి రోడ్డు, మండలం కేంద్రం నుండి జిల్లా కేంద్రానికి డబుల్ రోడ్డు, జిల్లా కేంద్రం నుండి స్టేట్ లెవల్‌లో నాలుగు వరుసల రహదారి నిర్మాణం తప్పనిసరిగా ఉండాలనేది రాష్ట్ర ప్రభుత ్వ ఉద్దేశ్యమన్నా రు. అందుకు అనుగుణంగా అభివృద్ధి కోసం, ఇతర పనులకు గత ఎనిమిదేళ్లలో రూ. 20 వేల కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో పంచాయితీరాజ్ పనులలో భాగంగా పిఎంజిఎస్‌వై కింద సిసి రోడ్ల పనులకు రూ. 209 కోట్లు మంజూరు చేయడం జరిగిందని, సిఆర్‌ఆర్ కింద రూ. 19 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. రోడ్ల పనులు, మరమ్మత్తులు, పెండింగ్ పనులను పూర్తి చేయాలని తెలిపారు. రోడ్లను నష్టపరిచే కేజీ వీల్స్‌ను కట్టడి చేస్తూ గ్రామపంచాయతీకార్యదర్శులు తగిన చర్యలు తీసుకునేలా జిల్లా పంచాయతీఅధికారులు చర్య తీసుకోవాలని తెలిపారు. తండా అయినా, గ్రామపంచాయతీ అయినా తప్పనిసరిగా రోడ్డు సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. తండాల నుండి గ్రామపంచాయితీలకు వెళ్లే లింకు రోడ్లను కూడా పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఉపాధి హామీ పనుల ద్వారా గ్రామపంచాయతీట్రాక్టర్ల ద్వారా పనులు చేపట్టి గ్రామపంచాయితీలకు ఆదాయం పెరిగేలా, ట్రాక్టర్ బకాయిలు తీర్చుకునేలా పనులు చేపట్టాలని, తడి, పొడి చెత్త సేకరణ ద్వారా డంపింగ్ యార్డులలో ఎరువుల తయారీతో పాటు గ్రామపంచాయితీల ఆదాయం పెంచుకోవాలన్నారు. మహిళా, శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ జిల్లాలో మైదాన ప్రాంతంలో ఎక్కువ మంది గిరిజనులు నివసిస్తున్నారన్నారు. కొత్తగా ఏర్పాటు చేసిన పంచాయితీలు, తండాలు గ్రామ పంచాయితీలుగా ఏర్పాటైన చోట రోడ్లు వేయడానికి ఈ ఏడాది బడ్జెట్‌లో రూ. 1000 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. ఐటిడిఎ పరిధిలో రూ. 476 కోట్లతో అనుమతులు మంజూరు చేసినట్లు తెలిపారు. నల్లగొండ జిల్లాకు సంబంధించిన ఎమ్మెల్యేలు ప్రతిపాదనలు ఇస్తే మంజూరు చేస్తామన్నారు. గత 75 సంవత్సరాలలో జరగని అభివృద్ధి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తరువాత జరిగిందని తెలిపారు. గిరిజన సంక్షేమ శాఖ ద్వారా మూడు గిరిజన భవన్‌లకు రూ. 1.20 కోట్లతో మంజూరు చేసినట్లు తెలిపారు. 86 ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు, మినీ గురుకులాలు, పోస్టుమెట్రిక్ హాస్టళ్లలో 25 వేల మంది విద ్యనభ ్యసిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో 3146 కొత్త గ్రామ పంచాయితీలు గిరిజనులకు రిజర్వు చేసినట్లు తెలిపారు. 207 తండాలు గ్రామపంచాయతీలుగా మార్చినట్లు తెలిపారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ద్వారా గ్రామ పంచాయతీభవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేం దర్‌రెడ్డిలు ప్రసంగించారు. ఈ సమావేశంలో రాష్ట్ర రైతు బంధు సమితి అధ్యక్షులు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల జడ్పీ చైర్మన్లు బండా నరేందర్‌రెడ్డి, గుజ్జ దీపిక యుగంధర్‌రావు, ఎలిమినేటి సందీప్‌రెడ్డి, ఎమ్మెల్సీలు కోటిరెడ్డి, నర్సిరెడ్డి, ఎమ్మెల్యేలు పైళ్ల శేఖర్‌రెడ్డి, కంచర్ల భూపాల్‌రెడ్డి, చిరుమర్తి లింగయ్య, గాదరి కిషోర్, రవీంద్రకుమార్, నోముల భగత్, భాస్కర్‌రావు, బొల్లం మల్లయ్యయాదవ్, కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్లు వినయ్ కృష్ణారెడ్డి, పమేలా సత్పతి, హేమంత్ కేశవ్ పాటిల్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మి గొప్పవరం

*గుండాల, డిసెంబర్ 01 ప్రభాతవార్త :*



పెదింటి ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మి గొప్పవరం అని జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి.ఖలీల్ అన్నారు. గురువారం ఆయన మండలంలోని రామారం, బ్రాహ్మణపల్లి, కొమ్మాయిపల్లి, సీతారాంపురం, గంగాపురం గ్రామాల్లో కళ్యాణలక్ష్మి పథకం కింద మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డలకు చేయుతనివ్వడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకాలకు శ్రీకారం చుట్టారన్నారు. లబ్దిదారులకు సకాలంలో డబ్బులు అందేలా స్థానిక ఎమ్మెల్యే అహర్నిషలు కృషి చేస్తుండడం హర్షనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజి జెడ్పిటిసి మందడి రామకృష్ణరెడ్డి, సర్పంచ్లు, ఎంపిటిసిలు బబ్బూరి గాయత్రి, బండారి సంద్యారాణి, మలిపెద్ది మాదవి మాధవరెడ్డి, విజితారెడ్డి, దార సైదులు, పాయిలి కవిత తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల స్కాలర్‌షిప్ రద్దు నిర్ణయాన్ని కేంద్రం ఉపసంహరించుకోవాలి

*మోత్కూర్, డిసెంబర్ 01 ప్రభాతవార్త :*



ఈ ఆర్థిక సంవత్సరం నుండి 8వ తరగతిలోపు ఎస్సి,ఎస్టి,మైనార్టీ, ఈబిసి, పేద విద్యార్థులకు ఇచ్చే స్కాలర్‌షిప్‌లను కేంద్ర ప్రభుత్వం ఇవ్వబోమని ప్రకటించడాని సిపిఎం మండల పార్టీ కార్యదర్శి గుండు వెంకట నర్సు తీవ్రంగా తప్పుబట్టారు. గురువారం మోత్కూర్‌లో విలేకర్లతో ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులను ఇస్తున్న స్కాల్‌షిప్‌లు, వారి చదువులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని, ఉచిత నిర్బంద విద్యను సాకుగా చూపి 9,10 తరగతుల విద్యార్థులకే స్కాలర్‌షిప్‌లను పరిమితం చేసే విధంగా కే ంద్ర ప్రభుత్వం కుట్రచేసి పేద విద్యార్థులకు చదువులకు దూర మయ్యే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటి సభ్యులు ఐల రాంరెడ్డి, మామిడి కృష్ణ, పానుగుల రమేష్, దడిపల్లి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సత్తయ్య సేవలు అనిర్వచనీయం

*భువనగిరి, డిసెంబర్ 01 ప్రభాతవార్త :*



పట్టణంలోని ఎంపిడిఓ కార్యాలయంలో నైట్ వాచ్ మెన్‌గా పనిచేస్తున్న డి. సత్తయ్య అనారోగ్యంతో మృతి చెందగా గురువారం ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో ఆయన మృతిపట్ల సంతాపం తెలిపారు. రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నరాల నిర్మల వెంకటస్వామి, ఎంపిడిఓ జి.నరేందర్‌రెడ్డి, శ్రీనివాస్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# పిఏసిఎస్ ఆద్వర్యంలో ఆర్థిక సహాయం

*భువనగిరి, డిసెంబర్ 01 ప్రభాతవార్త :*



మండలంలోని చందుపట్ల పిఏసిఎస్ పరిధిలోగల వీరవెల్లి గ్రామ సభ్యులు రేగు సిద్దయ్య అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులకు రూ.30 వేల ఆర్థిక సహాయాన్ని సంఘ డివిడెండ్ ఫండ్ నుండి అధ్యక్షులు మందడి లక్ష్మినర్సింహారెడ్డిచే ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎలిమినేటి మల్లారెడ్డి, డైరెక్టర్లు తోటకూరి శంకరయ్య, చింతల వెంకట్‌రెడ్డి, నల్ల లక్ష్మి, సిఈఓ దంతూరి నర్సింహ, ఎన్.రాములు, జి.నాగరాజు, జి.సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# తూతూ మంత్రంగా మండల సర్వసభ్య సమావేశం

**- అధికారులు, ప్రజా ప్రతినిధులు గైర్హాజర్**

**- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఎంపిపి**

*చింతపల్లి డిసెంబర్ 01 ప్రభాతవార్త*



ప్రతి మూడు నెలలకు ఒకసారి జరగవలసిన మండల సర్వసభ్య సమావేశానికి సంబంధిత శాఖల అధికారులు,ప్రజా ప్రతినిధులు, సర్పంచ్, ఎంపిటిసిలు సంబంధిత శాఖల అధికారులు రాక పోవడంతో చింతపల్లి ఎంపిపి కొండూరు భవాని పవన్‌కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల పరిధిలో 34 గ్రామపంచాయితీలు ఉన్నప్పటికీ కేవలం మండల సర్వసభ్య సమావేశానికి 6 గురు ఎంపిటిసిలు, 13 మంది సర్పంచ్‌లు మాత్రమే హాజరు కావడం ఏమిటని ప్రశ్నించారు. ప్రతి మూడు నెలల కొకసారి జరిగే మండల సర్వసభ్య సమావేశంలో వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వివిధ శాఖల అధికారులు ఏమిటని వారు ప్రశ్నించారు. ఆయా గ్రామాలలో నెలకొన్న సమస్యలు ఏకరువు పెట్టాల్సిన సభ్యులు హాజరుకాక పోవడం ఎంత వరకు సమంజసమన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న గ్రామాలలో నెలకొన్న పలు అంశాలపై చర్చించాల్సిన సమయం ఉన్నప్పటికీ ప్రజాప్రతినిధులు హాజరు కాక పోవడం సమావేశానికి బాధాకరమన్నారు. అదేవిధంగా పలు గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు గ్రామాలలో నెలకొన్న వివిధ సమస్యలపై ఎంపిడివో దృష్టికి తీసుకువచ్చారు. ఆ గ్రామాలల్లో నెలకొన్న విద్యుత్ సమస్య, తాగునీటిపై అధికారులతో చర్చించారు. మండలంలో విద్యా వ్యవస్థ కుంటు పడుతుందని సంబంధిత విద్యా శాఖాధికారులు అయా పాఠశాలల్లో పర్యవేక్షణ లేకపోవడంతో, అదేవిధంగా మధ్యాహ్నం భోజనం విద్యార్థులకు సరిగ్గా పెట్టక పోవడంతో విద్యార్థులు తీవ్ర ఆందోళనలకు గురవుతున్నారు. అదేవిధంగా ఒక పాఠశాలలో ఉపాధ్యాయులను ఇతర ప్రాంతాలకు డిప్యూటేషన్‌పై పంపించడం ఎంత వరకు హక్కు అని ప్రశ్నించారు. దీంతో డిప్యూటేషన్‌పై పంపించిన ఉపాధ్యాయురాలిని వెంటనే పాఠశాలకు వెంటనే రప్పించాలని నెల్వలపల్లి సర్పంచ్ వి. శ్రీనివాసరెడ్డి, ఈవో గురువారం డిమాండ్ చేశారు. అదేవిధంగ ఉపాధి హామీ, ఆరోగ్య, వెటర్నరీ తదితర విషయాలపై కూలకషంగాతో విద్యార్థులకు చర్చించాడు. సర్వసభ్య సమావేశానికి పలు శాఖల అధికారులు గైర్హాజర్ కావడంతో ఏమి చెప్పించాలో అర్థంకాని పరిస్థితి నెలకొంది. ఈ మండల సర్వసభ్య సమావేశం సమావేశంలో జపిటిసి కంకణాల ప్రవీణరెడ్డి, ఎంపిడివో రాజు, తహసిల్దార్ విశాలశ్రీక్ష్మి, విద్యుత్ ఏఈ భాస్కర్‌రెడ్డి, మండల విద్యా శాఖాధికారి గురవారావు, ఏపివో శౌరెడ్డి, పశువైద్యాధికారి జిజెపాల్, వైద్యాధికారి డా.అనిల్, డా.శ్రీదేవి, వ్యవసాయశాధికారి అధికారి కె. రామ లింగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ నిర్మాణంనకు రూ.12 లక్షల విరాళం ప్రకటన

*చింతలపాలెం డిసెంబర్ 01 ప్రభాతవార్త*



మండలకేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీగోవిందమాంబ సమేత శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వాముల వారి దేవాలయాల నిర్మాణానికి నేరేడుచర్ల మండలనివాసి కీ.శే.ంగళ్లపల్లి వెంకట సత్యనారాయణ కుమారుడు ఆచార్య ఫౌండేషన్ హైదరాబాద్ నివాసి తంగెళ్లపల్లి విద్యాసాగర్ రూ.12 లక్షల విరాళంను ప్రకటించారు. గురువారం మండలకేంద్రానికి చెందిన ఆలయ నిర్మాణ కమిటి సభ్యులు హైద్రాబాద్‌లో విద్యాసాగర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఆలయ నిర్మాణమునకు విరాళం అడిగినట్లు తెలిపారు. ఆడగగానే వెంటనే విరాళమును ప్రకటించినందుకు గాను ఆలయ నిర్మాణ కమిటి సభ్యులు తంగెళ్లపల్లి విద్యాసాగర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటి అధ్యక్షులు నెమ్మోజు గురు బ్రహ్మాచారి, కోశాధికారి నర్సింహాచారి, నియోజకవర్గ విశ్వబ్రాహ్మణ అధ్యక్షుడు పెద్ద శాంతయ్య, మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు చిన్న శాంతయ్య, నియోజక వర్గ గౌరవ అధ్యక్షులు తునికిపాటి మల్లాచారి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు

*ఆత్మకూర్(ఎం), డిసెంబర్ 01 ప్రభాతవార్త :*



మండల కేంద్రంలోని అర్హులందరికీ డబుల్ బెడ్‌రూం ఇండ్లను మంజూరు చేస్తామని ఎంపిపి తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 48 ఇండ్లు పూర్తవ్వగా 93 మందిని లబ్దిదారులుగా గుర్తించారన్నారు. తహశీల్దార్ ఎం.జయమ్మ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని వర్గాలవారికి ఇండ్లను కేటాయిస్తున్నట్లు లాటరీ పద్దతి ద్వారా లబ్దిదారుల ఎంపిక జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జెడ్పిటిసి కె.నరేందర్‌గుప్త, ఎంపిడిఓ యాదగిరి, స్థానిక సర్పంచ్, ఎంపిటిసిలు జన్నయికొడె నగేష్, యాస కవిత, ఆర్ఐ యాదగిరి, అఖిలపక్ష నాయకులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

*మఠంపల్లి డిసెంబర్ 01 ప్రభాతవార్త*

మండలకేంద్రంలోని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు, రచయిత తాటికొండ వేణుగోపాల్‌రెడ్డి గురువారం గ్రామంలోనిపేద, వృద్ధ మహిళలకు 100 మందికి దుప్పట్లు పంపిణీ చేశారు. ఆయన తల్లిదండ్రులైన పిచ్చిరెడ్డి, వెంకటమ్మల జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం వృద్ధులకు, మహిళలకు మేకపోటి గౌతంరెడ్డి ఫౌండేషన్ సహాకారంతో ఏదో విధంగా సహాయ సహకారాలు అందిస్తున్నారు. దీనిలో భాగంగా 100 మంది వృద్ధులకు దుప్పట్లు అందజేశారు. ఈ కారక్రమంలో కుటుంబసభ్యులు కల్పన, పాపిరెడ్డి, జానకి పద్మ తదితరులు పాల్గొన్నారు.

# తలనీలాలకు టెండర్ కం బహిరంగ వేలం

*మట్టంపల్లి డిసెంబర్ 01 ప్రభాతవార్త*

ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినర్సింహాస్వామి ఆలయంలో తలనీలాలు, కొబ్బరికాయలు, కిరాణం, జనరల్ అండ్ ఫాన్సీ సామాగ్రి అమ్ముకొనుటకు గురువారం దేవాలయ ప్రాంణంలో టెండర్ కం బహిరంగ వేలం దేవాదాయ శాఖ అధికారులు ఇ.రమేష్ పర్యవేక్షణలో జరిగింది. తలనీలాల వేలం పాట రూ.14 లక్షలకు, అనగొంది సైదమ్మ త్రిపురారం గ్రామం కొబ్బరికాయల వేలం రూ.10 లక్షలు 52 వేలకు, దాసరి నాగలక్ష్మి మట్టపల్లివారు జనరల్ అండ్ కిరాణం ఫాన్సీ వేలం పాటను రూ.3 లక్షలకు, కాసారపు శివకృష్ణ హుజూర్‌నగర్ వారు వేలం పాటను దకిచ్చుకున్నారు. సంవత్సరం పాటు వీరు తలనీలాలు ప్రోగు చేసుకొనుటకు హక్కు పొందారని, ఉన్నతాధికారులఆమోదం మేరకు తదుపరి చర్యలుంటాయని, పూలు అమ్ముకొనుటకు, క్యాంటిన్ నిర్వహణకు హక్కు వేలం పాటలో డిపాజిట్‌దారులు ఎవరు పాల్గొనకపోవడంతో వాయిదా వేయడం జరిగిందని ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లి, ఈవో సిరికొండ నవీన్, గ్రామసర్పంచ్ దాసరి విజయలక్ష్మి తెలిపారు.

# ఉత్తమ ల్యాబ్ టెక్నీషియన్‌గా నాలుక నర్సింహా

*ఆలేరు టౌన్, డిసెంబర్ 1, ప్రభాతవార్త:*



ఆలేరు పట్టణ కేంద్రానికి చెందిన బువనగిరి జిల్లా ఆసుపత్రి లో ల్యాబ్ టెక్నీషియన్ గా విధులు నిర్వహిస్తున్న నాలుక నర్సింహా కు ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ పాపారావు యాదాద్రి బువనగిరి జిల్లా ఉత్తమ ల్యాబ్ టెక్నీషియన్ గా అవార్డు ను అందజేశారు . ఈ సందర్భంగా వారు ఈ అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో ధరణి కుమార్, సంపత్తయ్య, మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ గాయత్రి మహాయజ్ఞం వేడుకలు


*చింతపల్లి డిసెంబర్ 01 ప్రభాతవార్త*

నేటి సమాజంలోని ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించుకోవడంతో పాటు సమాజ సేవా కార్యక్రమంలో పాలుపంచుకోవాలని మద్దిమగుడు పీఠాధిపతి జయరాజ్ గురూజీ అనా న్నరు. చింతపల్లి మండలపరిధిలోని తీదేడు గ్రామంలో శ్రీఆంజనేయసా ్వమివారి మహాయజ్ఞం అత్యంత వైభవంగా కన్నుల పండువగా గురువారం వేలాది మంది భక్తుల నడుమ హనుమత్ గాయత్రి మహాయజ ్ఞం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిఏటా నిర్వ హించే విధంగా ఈ సంవత్సరం కూడా వేలాది మంది భక్తులు హనుమత్ గాయత్రి యజ్ఞంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కాయితి జితేందర్‌రెడ్డి ఈ మహాయజ్ఞంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆంజనేయస్వామి భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార ్యక్రమానికి విచ్చేసిన ఆంజనేయస్వామి భక్తులకు డి.రామచంద్రమోహన్ మహాయజా ్ఞనికి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రవచనాలు అందించారు. మద్దిమడుగు ఆంజనేయస్వామి పీఠాదిపతి శ్రీశ్రీశ్రీ కేతావత్ జయరాం గురుసా ్వమి అతిథిగా విచ్చేసి భక్తులకు ప్రవచనాలు నిర్వహించారు. ఈ



కార్య క్రమంలో ఏపుల రవికుమార్, మొండె రాముల, పరమేష్, శివయ్య చారి, సత్తయ్య, శివర్ల శంకర్‌యాదవ్, మర్ల కొండల్, మెరిక ఆంజనేయులు, ఉలవల అశోక్, లక్ష ్మణ్, మధు, రావు వెంకటనర్సి ంహారావు, దాసరి శ్రీని వాస్ యాదవ్, మర్రు పాండురంగారావు, రాజశేఖర్, హుస్సే న్, యాదగిరి, రాధాకృష్ణ, శ్రీను, సొనగంటి కొండల్, రాజు, కేశవాచారి, రవి, శ్రీధర్, శ్రీనివాసరావు, మల ్లయ్య, వెంకటయ్య, సత్తయ ్య తదితరులున్నారు.

# నాటుసారాయి ఊట స్వాధీనం



**రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న ఎక్సైజ్‌సిబ్బంది**

**ఎస్సై, డ్రైవర్ పై దాడికి యత్నం ..సెల్ఫోన్, కారుపై రాళ్లతో దాడి ..**

*మిర్యాలగూడ క్రైం, డిసెంబర్ 1 ప్రభాతవార్త*

నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం లావూడి తండాలో నాటు సారా తయారీ స్థావరంలో పట్టుబడిన సారా, బెల్లం పానకంపై పంచనామా చేస్తున్న మహిళ ఎక్సైజ్ ఎస్సై డ్రైవర్‌పై ఓ వ్యక్తి దాడికి పాల్పడి, ప్రభుత్వ కారు అద్దాలను ధ్వంసం చేసిన సంఘటన గురువారం రాత్రి చోటు చేసుకుంది. బాధిత ఎక్సైజ్ ఆఫీసర్లు, రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ...లావూడి తండాలో నాటు సారా తయారీపై విశ్వసనీయ సమాచారం అందుకున్న మిర్యాలగూడ ఎక్సైజ్ ఎస్ఐ లావణ్య సహా పలువురు స్టాఫ్ సాయంత్రం సుమారు 7 గంటల ప్రాంతంలో తండాకు చేరుకున్నారు. సుమారు నలుగురు స్టాఫ్ ఇదే తండాలో తనికీలు జరుపుతున్నారు. అప్పటికే లావూడి రమేష్ తన ఇంట్లో 30 లీటర్ల బెల్లం పానకం,సుమారు ఆరు లీటర్ల సారాతో పట్టుబడినట్లు తెలిపారు. ఇదే విషయమై ఎస్ఐ పంచనామ పూర్తయ్యాక సైన్ చేసే క్రమంలో ఒక్కసారిగా దాడికి పాల్పడి కారు అద్దాలను, ఎస్ఐ సెల్ ఫోన్ ధ్వంసం చేసినట్లు తెలిపారు. దాడి విషయమై మిర్యాలగూడ రూరల్ పీఎస్లో ఫిర్యాదు చేసినట్లు ఎక్సైజ్ ఆఫీసర్లు తెలిపారు. కాగా సదరు నాటుసారా, బెల్లం పానకంతో పట్టుబడిన రమేష్ అధికారులతో గొడవ పడి ..సూసైడ్కు య త్నించగా స్థానిక ఏరి యా ఆస్పత్రికి తం ్లించినట్లు స్థాని కులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ పోలీసులు చెప్పారు. దాడితో ప్రమేయం ఉన్న వ్యక్తి అధికార పార్టీకి చెందిన వారికి సన్నిహితంగా ఉంటారని కేసును రాజీ కుదిర్చేందుకు ఒత్తిడి చేస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది.

# కొనసాగుతున్న అయ్యప్ప భక్తులకు అన్నదానం

*చౌటుప్పల్, డిసెంబర్ 1 ప్రభాతవార్త*

శ్రీశ్రీశ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా గురువారం ఎంపిడిఓ కలకోట శేషాద్రి, బొబ్బిళ్ల ధనేష్‌కుమార్-సుజాత దంపతులు అయ్యప్ప భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప భక్తులకు తమవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బొబ్బిళ్ల మురళి గురుస్వామి, తూర్పాటి శంకర్, కాంశెట్టి భాస్కం ్గుప్తా, చింతల సాయిలు, పాశం రాం నర్సి ంహారెడ్డి, తాడూరి పరమేష్, ఉప్పు ఆంజనేయులు, ముత్యాల ప్రభార్‌రెడ్డి, బోరెం రాజశేఖర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, మలిగె శ్రీను, జెల్లా మురళి, సామ్రాట్, బొడ్డు రాజేందర్‌రెడ్డి, సుక్క



సుదర్శన్, చింతల సుధాకర్‌రెడ్డి, డా॥అనిల్, గంట నాగరాజు, ఉప్పు ఆంజనేయులు, జంగమ్, పాండు, శివ, అనిల్ తదిరులున్నారు.

**బాలాజీ రామకృష్ణ దేవాలయంలో..**

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని శ్రీశ్రీశ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా గురువారం 20వ రోజు ఉయ్యాల శివయ్య-తిరుపతమ్మ, కుంభం వెంకట్వేర్లు-పార్వతమ్మల దంపతులు అయ్యప్ప భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు చెరుకు అశోక్‌గౌడ్, తోర్పునూరి నర్సి ంహా, చెవ్వగోని మహేష్, కళ్లెం నాగరాజు, బత్తుల మల్లేశం, సవ్వోజు మల్లేశంచారి, ఐతగోని శ్రీను, దేశగోని రాజు, జోర్క నగేష్, అల్లి కృష్ణ, మారగోని గణేష్, పబ్బు శ్రీకాంత్, వంగూరి శ్రీను, కట్కూరి సాయి కిరణ్, సిలివేరు రాజు, చెరుకు రాకేష్, బెల్లి కృష్ణ, మార్గం శేఖర్, నాగరాజు, అనిల్, మీసాల శ్రీకాంత్, బొల్లు ప్రవీణ్ తదితరులున్నారు.

# దివీస్ ల్యాబ్‌లో మెగా రక్తదాన శిబిరం




*చౌటుప్పల్, డిసెంబర్ 1 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మండలం లింగోజిగూడెంలోని దివీస్ ల్యాబోరేటరీస్ జనరల్ మేనేజర్ స్వర్గీయ సత్యచంద్ర దివి జ్ఞాపకార్ధం గురువారం దివీస్ పరిశ్రమలో మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని బయ్యర్ కంపెనీ ఆడిటర్ ప్రశాంత్ పాటిల్, హనుమంతరావు, దివీస్ కంపెనీ వైస్ చైర్మన్ సజ్జు రామకృష్ణలు ప్రారంభించారు. డిసిపి నారాయణరెడ్డి రక్తదాన శిబిరాన్ని సందర్శించి కర్తదానం చేసిన పరిశ్రమ సిబ్బంది, ఉద్యోగులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పి.సుధాకర్, కిషోర్‌కుమార్, శివర్పసాద్, వల్లూరి వెంకటరాజు, ఛీప్ కో ఆర్డినేటర్ సావిత్రి, దివీస్ ఉద్యోగులు తదితరులున్నారు.



# పోలీసు కిష్టయ్యకు ఘన నివాళి

*వలిగొండ, డిసెంబర్ 01 ప్రభాతవార్త :*




తెలంగాణ మలిధశ ఉద్యమంలో రాష్ట్ర సాధన కోసం నిరంకుశ ఆంధ్ర పాలన వ్యతిరేకంగా ప్రాణత్యాగం చేసిన అమరుడు పోలీసు కిష్టయ్య 13వ వర్ధంతిని గురువారం మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి కిష్టఫర్, బీసి సంగం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్టంలో పోలీస్ కిష్టయ్య ఆశయాలను ముందుకు తీసుకువెళ్లేలా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరెకుంట్ల కృష్ణ, బొల్లు శ్రీనివాస్, గణబోయిన నర్సి ంహా, శంకుబుడ్డి హరికృష్ణ, పాలోజు రాజు, గొలుసుల దుర్గయ్య, ఒర్పు అంజయ్య, కాట శౌరి, బాతరాజు వెంకటేశం, పుల్లగూర్ల లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటి సభ్యుడిగా పల్లె వెంకటరెడ్డి

*హుజూర్‌నగర్ డిసెంబర్ 01 ప్రభాతవార్త*




నల్లగొండలో జరిగిన తెలంగాణ రైతు సంఘం రెండవ మహాసభల్లో హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన పల్లె వెంకటరెడ్డి సిపిఎం పార్ ్టీ జిల్లా కమిటి సభ్యుడిగా, పార్టీ ప్రజాసంఘాల్లో నిబద్ధతగా పని చేస్తున్న ఆయన తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటి సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం లోని రైతుల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తామన్నారు. అంతేగాకుండా నియోజకవర ్గంలో పత్తి, మిర్చి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని, నిరుపేద పోడు భూములకు పట్టాలివ్వాలని, రైతులకు పండించిన వరిధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించాలని ఆయన అన్నారు.

# బిటి రోడ్డు నిర్మాణం కోసం మంత్రి కేటిఆర్‌కు వినతి

*సంస్థాన్‌నారాయణపురం, డిసెంబర్ 1 ప్రభాతవార్త*



మునుగోడు నియోజకవర్గ అభివృద్ధిపై సమీక్షించేందుకు గురువారం మునుగోడుకు వచ్చిన రాష్ట్ర ఐటి శాఖా మంత్రి కేటిఆర్‌ను రాష్ట్ర సర్పంచుల సంఘం ఉపాధ్యక్షులు సుర్వి యాయద్యగౌడ్ మర్యాద పూర్వకంగా కలిశారు. నారా యణపురంలోని అల్లందేవిచెర్వు నుంచి నాగవారి గూడెం, శేరిగూడెం వరకు బిటి రోడ్డు నిర్మాణం కోసం నిధు మంజూరు చేయాలని కోరారు.

# తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన కృష్ణయ్యకు ఘన నివాళి

*చింతపల్లి డిసెంబర్ 01 ప్రభాతవార్త*



తెలంగాణ మలి విడత ఉద్యమంలో తన ప్రాణాలను లెక్క చేయకుండా కానిస్టేబుల్ ఉద్యోగం చేస్తూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏరా ్పటు కోసం అసువులు బాసిన కృష్ణయ్యకు ఘనంగా చింతపల్లి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు పూల యాదయ్య మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన కానిస్టేబుల్ కృష్ణయ్య తెలంగాణ ఉద్యమం కోసం ఆసువులు బాసారని, వారిఆశయసాధన కోసం ప్రతి ఒక్కరు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మలిదశ ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన నిరుపేద కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బిజెపి జిల్లా కార్యదర్శి చెనమోని రాములు, శంకర్, ధన్‌రాజ్, శ్రీను, మల్లేష్, సురేష్, మహేష్ పాల్గొనా న్నరు.

# గొర్రెల పెంపకందారుల సహకార సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

*చిట్యాల రూరల్, ప్రభాతవార్త*

మండల పరిధిలోని వనిపాకల గ్రామంలోని లింగమంతుల ప్రాథమిక గొర్రెల పెంపకందారుల సహకార సంఘం కార్యవర్గానికి పదవీకాలం ముగియడంతో గురువారం ఎన్నికల అధికారి కె. సురేష్ ఆధ్వర్యంలో స్థానిక గ్రామపంచాయితీ కార్యాలయంలో ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో సంఘం నూతన అధ్యక్షుడిగా బుర్ర మల్లేష్, ఉపాధ్యక్షుడిగా మల్లెబోయిన ఇస్తారి, కార్యదర్శిగా జటంగి సింహాద్రి, డైరెక్టర్లుగా మల్లెబోయిన మాలతి, వెన్నపూసల రమ, సాధంపోలు రాజు, బెల్లి చెన్నయ్యలు ఆయా



పదవులకు నామినేషన్ దాఖలు చేశారు. దీంతో ఒక్కో పదవికి ఒక్కో నామినేషన్ మాత్రమే వేయగా పోటీ లేకపోవడంతో నామినేషన్ వేసిన అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారి ప్రకటించారు. ఈ మేరకు నూతన కార్యవర్గానికి ఆయన ఎన్నిక నియామక పత్రాన్ని అందజేసి వారితో ప్రమాణ సీ వ్కారం చేయించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి బట్టు అరుణ అయిలేష్, మాజీ సర్పంచ్ కంబాలపల్లి కొమరయ్య, ఉపసర్పంచ్ చాపల సతీష్, పెద్దగొల్ల జటంగి ముత్తయ్య, సారిగొల్ల మల్లెబోయిన యాదయ్య, మాజీ అధ్యక్షుడు రెముడాల లింగస్వామి, సాదం కనకరాములు, వెన్నపూసల మల్లేష్, జటంగి మల్లేశం, దాసరి అయిలయ్య, తొట్ల రామలింగయ్య, బుర్ర నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఈ కెవైసి చేయించుకోవాలి



*కోదాడ రూరల్, డిసెంబర్ 1 ప్రభాతవార్త*

మండలంలోని రైతులంతా సాధ్యమైనంత తొందరగా ఈ కెవైసి చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారిణి పాలెం రజిని అన్నారు. గురువారం మండల పరిధిలోని కాపుగల్లు రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ రైతులు తమ ఆధార్‌కు ఫోన్ నెంబర్ అనుసంధానం చేయించుకోవాలన్నారు. ఈ కెవైసి చేయించుకుంటేనే పిఎం కిసాన్ 12 విడత నిధులు రైతుల ఖాతాల్లో జమ అవుతాయని లేని పక్షంలో నగదు జమ కాదన్నారు. గ్రామంలో ఇంకా 310 మంది ఈ కెవైసి చేయించుకోవాలన్నారు. పిఎసిఎస్ చైర్మన్ నంబూరి సూర్యం మాట్లాడుతూ ఈ కెవైసి, యాసంగి సీజన్‌లో రైతులకు పంటలపై అవగాహన కల్పించారు. అదే విధంగా మండలంలోని కూచిపూడి, ఎర్రవరం, కొమరబండ గ్రామాల్లో రైతులకు ఈ కెవైసి చేయించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు మహేష్, సల్మా, చాంద్‌భీ, ఝాన్సీ, సీఈవోలు, మీ సేవా కేంద్రాల నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.

## ఎన్‌పిఎస్ రద్దు చేయాలని ప్రచార జాత



*నడిగూడెం, డిసెంబర్ 1 ప్రభాతవార్త*

ఎన్‌పిఎస్ రద్దు ఉద్యమంలో భాగంగా టిఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన నడిగూడెంలో గురువారం ప్రచార జాతను నిర్వహించారు. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలన్నారు. ఎన్‌పిఎస్‌తో ఉపాధ్యాయులకు నష్టం జరగనున్న నేపథ్యంలో చేపట్టిన ఉద్యమంలో ఉపాధ్యాయులంతా పాల్గొనాలన్నారు. జాతీయ విద్యా విధానం 2020 రద్దు చేయాలన్నారు. జిడిపిలో 10 శాతం విద్యకు ఖర్చు చేయాలన్నారు. 3-18 స ంవత్సరాల పిల్లలకు నాణ్యమైన విద్యనందించాలన్నారు. ఓపిఎస్‌ను పునరుద్దరించేంత వరకు ఉపాధ్యాయులంతా ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్. సోమయ్య, అనిల్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, సాంబయ్య, మోతీలాల్ నాయక్, మమత, శ్రీకళ, వివిఎన్ చారి, శ్రీధర్, అశోక్, షాకీర్‌అలీబేగ్, ఓంకారయ్య పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

*నడిగూడెం, డిసెంబర్ 1 ప్రభాతవార్త*

రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన సంఘటన త్రిపురవరం గ్రామ సమీపాన చోటుచేసుకుంది. ఎస్ఐ ఎం. ఏడుకొండలు కథనం ప్రకారం మోతె మండలం ఉర్లుగొండ గ్రామానికి చెందిన కొప్పుల రవి(37), తెలగమళ్ల రాధాకృష్ణలు ఈ నెల 29న ద్విచక్రవాహనంపై కొమరబండ నుండి ఉర్లుగొండకు వెళ్లే క్రమంలో త్రిపురవరం గ్రామ సమీపాన రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. మెరుగైన చికిత్స నిమిత్తం ఖమ్మం తరలించగా చికిత్స పొందుతూ రవి బుధవారం మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. రాధాకృష్ణకు స్వల్ప గాయాలైనట్లు పేర్కొన్నారు. మృతుడి తండ్రి ఈదయ్య ఫిర్యాధు మేరకు గుగులోతు హాతీరాంపై గురువారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## పేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్



*చిట్యాల రూరల్, డిసెంబర్ 1 ప్రభాతవార్త*

అనారోగ్యంతో భాదపడుతున్న నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు చేయించుకోవడానికి సీఎం రిలీఫ్ ఫండ్ అండగా నిలుస్తుందని రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన సుంకరి నర్సింహ కుమారుడు మహశ్విన్ ఇటీవల అనారోగ్యంతో భాదపడుతూ ఓ ఆసుపత్రిలో చికిత్స పొంది మండలి చైర్మన్ గుత్తా ద్వారా సీఎం సహాయనిధికి ధరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ. 22,500 విలువైన చెక్కును బుధవారం రాత్రి ఉరుమడ్లలోని ఆయన నివాసంలో భాదితుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిటిసి పోలగోని స్వామి, ఉయ్యాల నరేష్, మర్రి రమేష్, నడింపల్లి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శిగా మేకల శ్రీనివాసరావు

*కోదాడ టౌన్, డిసెంబర్ 1 ప్రభాతవార్త*

నవంబర్ 27 నుండి 29వ తేదీ వరకు యదాద్రి భువనగిరి జిల్లాలో జరిగిన ఎఐటియుసి రాష్ట్ర మహాసభలలో నూతనంగా ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శిగా మేకల శ్రీనివాసరావును ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. కోదాడకు చెందిన శ్రీనివాసరావు గతంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాకు ఎఐవైఎఫ్ అఖిల భారత యువజన సమైఖ్య జిల్లా అధ్యక్షుడిగా, ప్రధాన కార్యదర్శిగా, ఎఐటియుసి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడిగా పనిచేశారు. ప్రస్తుతం ఎఐటియుసి సూర్యాపేట జిల్లా కార్యదర్శిగా కొనసాగుతున్నారు. ఆయనతో పాటు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా జడ శ్రీనివాస్, షేక్ లతీఫ్, శా ్యంసుందర్‌రెడ్డి, సారెడ్డి రాఘవరెడ్డి, త్రిపురం సుధాకర్‌రెడ్డిలు నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు.

## నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలి



*కోదాడ రూరల్, డిసెంబర్ 1 ప్రభాతవార్త*

నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎన్. సోమయ్య అన్నారు. గురువారం టిఎస్ యుటిఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన జీపు ప్రచార జాత కోదాడ పట్టణం, మండలంలో నిర్వహించి మాట్లాడారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పెన్షన్ ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చే భిక్ష కాదని, పెన్షన్ ఉద్యోగుల హకు ్క అన్నారు. విద్యారంగ సమస్యలపై ఉపాధ్యాయుల్లో చైతన్యం తెచ్చేందుకు జిల్లా వ్యాప్తంగా ఈ జాత నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. అనిల్‌కుమార్, ఉపాధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, మండల అధ్యక్ష, కార్యదర్శులు పిచ్చయ్య, మాతంగి శ్రీనివాస్, ఉపాధ్యాయులు రాజారావు, పాండురంగాచారి, శ్రీనివాస్, భవాని, సరిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మ దహనం



*నాంపల్లి, డిసెంబర్ 1 ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బిజెవైఎం ఆధ్వర్యంలో గురువారం ముఖ్యమంత్రి కెసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భరంగా బిజెవైఎం జిల్లా కోశాధికారి పానుగంటి మహేష్‌గౌడ్ మాట్లాడుతూ వేలాది మంది యువకుల, విద్యార్థుల, ఉద్యోగుల ఆత్మబలిదానాలతో సాధించుకున్న తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఢిల్లీలో మద్యం వ్యాపారానికి తాకట్టు పెట్టిన కల్వకుంట్ల కుటుంబానికి చరమగీతం పాడాల్సి న సమయం ఆసన్నమైందన్నారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో ప్రధాన పాత్రురాలిగా ఉన్న ముఖ్యమంత్రి కెసిఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కవిత పేరు దేశవ్యాప్తంగా తెలంగాణ గౌరవాన్ని దిగజార్చిందన్నారు. అందుకు గాను కవితను ఎమ్మెల్సీ పదవి నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బిజెవైఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు. అదే విధంగా కెటిఆర్ మునుగోడు పర్యటనలో అడ్డుకుంటారనే నెపంతో బిజెవైఎం మండల అధ్యక్షుడు నాంపల్లి సతీష్‌ను తెల్లవారుజామున అరెస్టు చేయడం ప్రభుతా ్వనిది పిరికిపంద చర్య అన్నారు. దీనిని బిజెవైఎం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు కామిశెట్టి శ్రీనివాస్, ప్రజాపతి, మేకల శ్రీకాంత్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు మట్టిపల్లి శ్రీశైలం, సింగరపు గిరి, వేముల రంజిత్, నాంపల్లి శివ, ముదిగొండ సైదులు, జిట్టగోని శేఖర్, వట్టికూటి మహేష్, పోలగోని జగన్ తదితరులు పాల్గొన్నారు.

## భాదిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన విష్ణు

*మర్రిగూడ, డిసెంబర్ 1 ప్రభాతవార్త*



మండల పరిధిలోని దామెరభీమనపల్లి గ్రామానికి చెందిన జంపాల లింగయ్య మృతి పట్ల టిఆర్ఎస్వి నియోజకవర్గ నాయకులు, ఎంపిటిసి సిలివేరు విష్ణు సంతాపం తెలిపారు. గురువారం లింగయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా భాదిత కుటుంబానికి రూ. 5 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. భాదిత కుటుంబానికి అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు నడిమింటి శ్రీను, మునగాల వెంకటరెడ్డి, గోరిగ రమేష్, యాదయ్య, కృష్ణయ్య, జంపాల రాజు, బొడ వెంకటయ్య, నర్సమ్మ, సిలివేరు గిరి, కాసరపు రమేష్, రవి, శ్రీకాంత్, తిరుపతయ్య, మల్లేష్, కృష్ణ, వెంకటరెడ్డి, కాస శ్రీను, రవి తదితరులు పాల్గొన్నారు.

## నర్సింహయ్య ఆశయసాధనకు కృషి: ఎమ్మెల్యే భగత్



*నిడమనూరు, డిసెంబర్ 1 ప్రభాతవార్త*

ప్రజల మనిషి. దివంగత ఎమ్మెల్యే నోముల నర్సింహయ్య ఆశయసాధనకు ఆయన వారసుడిగా, నియోజకవర్గ ఎమ్మెల్యేగా తన శాయశక్తులా కృషి చేస్తానని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ పేర్కొన్నారు. నోముల నర్సింహయ్య ద్వితీయ వర్ధంతి సందర్భంగా గురువారం మండలంలోని వే ంపాడు స్టేజి వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నోముల నర్సింహయ్య ప్రజా శ్రేయస్సు కోసం అహర్నిశలు పరితపించేవాడని, ఆయన ఆశయాలు సాధించేందుకు ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రులు కెటిఆర్, జగదీష్‌రెడ్డిల సహకారంతో కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బొల్లం జయమ్మ, హనుమంతరావు, అంజయ్య, బొల్లం రవి, సర్పంచ్ అర్వ స్వాతి అశోక్, మండలంలోని ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సెల్‌టవర్‌ను తొలగించాలని గ్రామస్తుల ధర్నా

*అనంతగిరి, డిసెంబర్ 1 ప్రభాతవార్త*

అనంతగిరి మండల కేంద్రంలోని బిసి కాలనీలో రిలయన్స్ కంపెనీ ఏర్పాటు చేసిన సెల్ టవర్‌ను తొలగించాలని గురువారం అనంతగిరి మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై గ్రామస్తులు ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 2007లో ప్రైవేట్ స్థలంలో టవర్ నిర్మాణం చేయడం జరిగిందని, నిర్మాణం చేసే గ్రామంలో ఉన్న ప్రజలు నిర్మాణం చేయవద్దని హెచ్చరించినా రిలయన్స్ కంపెనీ వారి వ్యాపార రీత్యా టవర్‌ను నిర్మించడం జరిగిందని తెలిపారు. ఈ టవర్ నిర్మాణం చేసిన నాటి నుండి 15 సంవత్సరాలు అగ్రిమెంట్‌తో ఏర్పాటు చేశారని లీజు అయిపోయినప్పటికీ సంబంధిత కంపెనీలు సంప్రదించానా ఎలాంటి స్పందన లేదని, ఈ టవర్ నిర్మాణం ద్వారా గ్రామంలో టవర్ సిగ్నల్స్




ద్వారా రేడియేషన్ ప్రభావం తీవ్రమవుతుందని, గ్రామంలో నివసిస్తున్న గర్భిణీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రేడియేషన్ ప్రభావంతో గ్రామంలో ఆరోగ్య సమస్యలు తీవ్రమవుతున్నాయని సెల్ టవర్ నిర్మాణం జరిగినప్పుడు నిర్మాణం జరిగిన ప్రదేశంలో తక్కువ జనాభా నివసిస్తుండేదని, ప్రస్తుతం జనాభా పెరగడంతో గ్రామస్తులకు కొత్త సమస్య వచ్చిందని వాపోతున్నారు. ప్రభుత్వ అధికారులు స్పందించి అనారోగ్య సమస్యలకు కారణమవుతున్న సెల్ టవర్‌ను తొలగించి ప్రజల ఆరోగ్యానికి పాటుపడాలని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సంబంధిత సెల్ టవర్ కంపెనీపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గాదం వెంకన్న, కొండ్రు బాబు, దొంగరి నాగేశ్వరరావు, మారేపల్లి వెంకటేశ్వర్లు, గాదం స్వరూపా లింగయ్య, కక్కిరేణి నరేష్, కక్కిరేణి ప్రభాకర్‌రావు, మురళి, కత్తిమాల మధు తదితరులు పాల్గొన్నారు.

## కరపత్రం ఆవిష్కరణ



*నార్కట్‌పల్లి, డిసెంబర్ 1 ప్రభాతవార్త*

నార్కట్‌పల్లి మండలంలోని శ్రీశ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో నిర్వహించనున్న మహాపడిపూజ కార్యక్రమానికి రావాలని కోరుతూ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిని ఆహ్వానించారు ఆలయ చైర్మన్ బెల్లి వెంకన్న గురుస్వామి మరియు మండల ఆయ్యప్ప భక్తులు. గురువారం ఆయనను కలిసి మహాపడిపూజ కరపత్రాన్ని గుత్తా చేతుల మీదుగా ఆవిష్కరంపచేసి ఆహ్వానించారు. ఆహ్వానించిన వారిలో అయ్యప్ప మాలాధరులు టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నడింపల్లి మహేశ్, గుండె రవి, మధు, రవీందర్ రెడ్డి, కిరణ్, మధు తదితరులు ఉన్నారు.

## క్రీడా దుస్తుల పంపిణీ



*పెద్దవూర, డిసెంబర్ 1 ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో గురువారం దివంగత ఎమ్మెల్యే నోముల నర్సింహయ్య గారి జ్ఞాపకార్థంగా తుంగతుర్తి గ్రామ సర ్పంచ్ మెండే విష్ణు ప్రియసైదులు విద్యార్థులకు రూ.12వేల విలువైన క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి అబ్బిడి కృష్ణారెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ గుంటుక వెంకట్‌రెడ్డి, ఆర్ఎస్ఎస్ మండలాధ్యక్షుడు గజ్జల లింగారెడ్డి, టిఆర్ఎస్ మండలాధ్యక్షుడు జటావత్ రవినాయక్, ఎంపిటిసి పులిమాల కృష్ణారావు, నాయకులు బోయ నరేందర్‌రెడ్డి, కర్నాటి మునిరెడ్డి, ఎండి హైమద్‌ఆలీ, పొదిల శ్రీనివాస్, సర్పంచ్‌లు బాణావత్ శంకర్‌నాయక్, నరాల కొండయ్య, నడ్డి లక్ష్మయ్య, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌చారి, రాజేష్‌నాయక్, పాఠశాల హెచ్‌ఎం డి.బాలాజీ, వార్డెన్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నోముల నర్సింహయ్య వర్ధంతి వేడుకలు

*పెద్దవూర, డిసెంబర్ 1 ప్రభాతవార్త:*

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పక్షపాతి నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల నర్సింహయ్య గారి 2వ వర్ధంతి సందర్భంగా బసిరెడ్డిపల్లి గ్రామపంచాయతీలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పెద్దవూర మండల వైస్ ఎంపిపి గోనె వివేకరావు, పెద్దవూర మండల మాజీ ఎంపిపి కురాకుల అంతయ్యయాదవ్, బసిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ నరాల కొండయ్య, టిఆర్ఎస్ పార్టీ పెద్దవూర మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ తుడుం రాకేష్, బసిరెడ్డిపల్లి గ్రామశాఖ అధ్యక్షులు ఆకారం లింగయ్య, గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి రావుల రమేష్, వార్డు మెంబర్ తుడుం సునీతలింగయ్య, టీఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు వంగూరి లింగయ్య, టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వృద్ధులకు సేవ చేయడం అభినందనీయం



*మునగాల, డిసెంబర్ 1 ప్రభాతవార్త*

మండల పరిధిలోని ముకుందాపురం గ్రామ శివారులో ఇందిరా అనాథ వృద్ధాశ్రమంలో గురువారం కోదాడకు చెందిన ఎండి రహమతుల్లా, ఎండి హఫీజున్నిస బేగంల వర్ధంతి సందర్భంగా ఎస్‌కె జుబేదా ఆశ్రమంలో ఉన్న అనాథలకు, మానసిక వికలాంగులకు అన్నదానం నిర్వహించి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కొలిశెట్టి బుచ్చిపాపయ్య మాట్లాడుతూ అన్నదానం నిర్వహించడం సంతోషంగా ఉందని, ఇలాగే ప్రతి సంవత్సరం ఆశ్రమానికి మును ్ముందు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామమన్నారు. తల్లిదండ్రుల పేరుతో వృద్ధులకు సేవ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ, జిల్లేపల్లి వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి



*అనంతగిరి, డిసెంబర్ 1 ప్రభాతవార్త*

ఎయిడ్స్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి లక్ష్మీప్రసన్న తెలిపారు. ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సురక్షితం కాని లైంగిక సంపర్కం, పరీక్షించబడని రక్త మార్పిడి, సురక్షితం కాని సూదులతో ఈ వ్యాధి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళావతి, విజయ్‌కుమార్, శైలజ, మహేష్, మంజుల, రాధా, శ్రీదేవి, మంగ, మహేశ్వరి, గీత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు పదవ తరగతి నామినల్ రోల్స్ పరిశీలన

*నడిగూడెం, డిసెంబర్ 1 ప్రభాతవార్త*

కోదాడ డివిజన్ స్థాయిలో పదవ తరగతి వార్షిక పరీక్షల నామినల్ రోల్స్‌ను ఈ నెల 2న కోదాడ సిసిరెడ్డి కాన్వెంట్‌లో పరిశీలించనున్నట్లు ఎంఈవో సలీం షరీఫ్ తెలిపారు. ఉదయం ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థుల నామినల్ రోల్స్‌ను, మద్యాహ్నం ప్రైవేట్ పాఠశాలల విద్యార్థుల నామినల్ రోల్స్‌ను పరిశీలించనున్నట్లు తెలిపారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చెక్‌లిస్టు ప్రకారం నామినల్ రోల్స్‌ను పరిశీలకులుకు అందజేయాలని కోరారు. ఒక ఒరిజినల్ సెట్‌తో పాటు మరొక జీరాక్స్ సెట్‌ను అందజేయాల్సి ఉంటుందన్నారు.

## మోడల్ స్కూల్ విద్యార్థుల ఎయిడ్స్ అవగాహన ర్యాలీ




*మునగాల, డిసెంబర్ 1 ప్రభాతవార్త*

ప్రపంచ ఎయిడ్స్ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక మోడల్ స్కూల్ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు మండల కేంద్రంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నినాదాలు చేస్తూ ప్రజలను చైతన్యపరిచారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సాయి ఈశ్వరి మాట్లాడుతూ సురక్షితం కాని లైంగిక సంపర్కం, పరీక్షించబడని రక్త మార్పిడి, సురక్షితం కాని సూదులతో ఈ వ్యాధి వస్తుందని తెలిపారు. ఎయిడ్ ్స వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పి. సైదులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తలు వహించాలి

*మునగాల, డిసెంబర్ 1 ప్రభాతవార్త*

అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తలు వహించాలని ఎస్ఐ లోకేష్ తెలిపారు. గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు సంచరిస్తున్నారని, వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి మోసపోకుండా ఉండాలన్నారు. ద్విచ క్రవాహనాలపై నిత్యం తిరుగుతూ ఇళ్లను, పరిసర ప్రాంతాలను గమనిస్తూ చాకచక్యంగా దొంగతనాలకు పాల్పడుతున్నారన్నారు. అనుమానిత వ్యక్తుల సమాచారాన్ని వెంటనే పోలీసులకు అందించాలన్నారు. లేని పక్షంలో డయల్ 100కు ఫోన్ చేస్తే వెంటనే తమకు సమాచారం అందుతుందన్నారు. దూర ప్రయాణాలు, శుభ కార్యాలకు వెళ్లే వారు ముందస్తు సమాచారం అందించాలన్నారు.

## గౌడ సంఘం ఆర్థిక సహాయం అందజేత

*మునగాల, డిసెంబర్ 1 ప్రభాతవార్త*



మండల కేంద్రంలో ఇటీవల జాతీయ రహదారిపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన, గాయపడిన వారిని ఆదుకునేందుకు గాను గురువారం మునగాల గౌడ సంఘం ఆధ్వర్యంలో రూ. 1.50 లక్షలను ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రమాదాలకు గురైన వారిని తమ వంతుగా ఆదుకునేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు. వారి కష్టాన్ని, భాదను పంచుకుంటే వారికి ఉపశమనం కలుగుతుందన్నారు. దాతలు ముందుకు వచ్చి భాదిత కుటుంబాలను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు గండు అంజయ్య, శ్రీను, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఎయిడ్స్‌రహిత సమాజ నిర్మాణానికి కృషి

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 1 ప్రభాతవార్త*

ఎయిడ్స్ వ్యాధి వ్యాప్తి, నివారణ చర్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల ప్రజలకు అవగాహన కల్పించి ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణానికి తోడ్పడాలని అక్కెనపల్లి సెక్టార్ అంగన్‌వాడీ కార్యకర్తలు గురువారం ప్రతిజ్ఞ చేశారు. .కార్యక్రమంలో సెక్టర్ సూపర్‌వైజర్, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.



## ట్రాక్టర్ ఆటో ఢీకొని పలువురికి తీవ్ర గాయాలు

*తుంగతుర్తి, డిసెంబర్ 1, ప్రభాతవార్త:*

ట్రాక్టర్ ఆటో ఢీకొని పలువురికి తీవ్ర గాయాలైన సంఘటన మండల కేంద్రంలో వెలుగుపల్లి రోడ్డులో బుధవారం సాయంత్రం చోటుచేసుకుంది తుంగతుర్తి ఎస్ఐ డానియల్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని కాశి తండా ఆవాస గ్రామం జొన్నలగడ్డ తండాకు జాటోత్ మోహన్ తండ్రి బాహసింగ్ ఆటో డ్రైవర్ .ఆటోలో తుంగతుర్తి నుండి తన గ్రామానికి వెళుతుండగా మండల కేంద్రానికి చెందిన బోయిని చిన్న వెంకన్న తన ట్రాక్టర్ తో కల్టివేటర్ వేసుకొని అజాగ్రత్తగా వేగంగా నడుపుతూ ఆటోను ఢీకొట్టడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో ఆటోలో ప్రయాణిస్తున్న జాటోత్ రాజా, రాజేష్, రామోజీలకు తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం హాస్పిటల్కి తరలించినట్లు తెలిపారు. ఈ మేరకు జాటోతు మోహన్ ఫిర్యాదు మేరకు ట్రాక్టర్ డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## అథ్లెటిక్స్‌లో దివ్యబాల విద్యార్థులకు గోల్డ్ మెడల్స్

*భువనగిరి, డిసెంబర్ 01 ప్రభాతవార్త :*



ఇటీవల స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో నిర్వహించిన అథ్లెటిక్స్ పోటీలలో దివ్యబాల విద్యాలయం విద్యార్థులు పాల్గొని మెడల్స్ సాధించారు. ఈ పోటీలలో పాఠశాల విద్యార్థులు ఎం.తరంగిణి అండర్-14 హైజంప్‌లో గోల్డ్ మెడల్, యు.సాయిగణేష్ అండర్-8 50మీటర్ల పరుగు పందెంలో గోల్డ్ మెడల్ సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ విద్యార్థులు డిసెంబర్ 5,6 తేదీల్లో గచ్చిబౌలి స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొననున్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఫాదర్ కాట రాజులు, కరస్పాండెంట్ చిన్నప్ప, ప్రిన్సిపాల్ ప్రేమ్‌సాయి, పిఈటి రాము, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## విద్యార్థులకు స్వెటర్లు పంపిణీ

*భువనగిరి, డిసెంబర్ 01 ప్రభాతవార్త :*



మండలంలోని వడపర్తి పాఠశాలలో పనిచేస్తున్న సెకండరీ గ్రేడ్ టీచర్ బీమిరెడ్డి శైలజ విద్యాసాగర్‌రెడ్డి తల్లిదండ్రులు బైరెడ్డి పురుషోత్తంరెడ్డి, రవిల జ్ఞాపకార్థం పాఠశాలలో చదువుతున్న 68 మంది విద్యార్థులకు చలి నుండి రక్షించుకోవడానికి స్వెటర్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ ఎలిమినేటి కృష్ణారెడ్డి పాల్గొని మాట్లాడుతూ పాఠశాల విద్యా ర్థులకు స్వెటర్లు ఉచితంగా ఇచ్చిన టీచర్ శైలజను అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గుర్రం రాజు, ఉపాధ్యాయులు ఉపేంద్ర, దేవి, రమేష్, బాస్కర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన మురికి కాల్వల నిర్మాణాల పరిశీలన

*భువనగిరి, డిసెంబర్ 01 ప్రభాతవార్త :*



23వ వార్డులో నిర్మిస్తున్న మురికి కాల్వల నిర్మాణాన్ని గురువారం కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్‌లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డు అభివృద్ధి కోసం నూతన మురికి కాల్వ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మారమ్మ గుడి నుండి పెంబర్తి యాదగిరి ఇంటి వరకు, మాటూరి అంజనేయులు నుండి బుర్రె కలమ్మ ఇంటి వరకు, దామోదర్ గౌడ్ ఇంటి నుండి పట్నం వేణు వరకు పురాతన మురికి కాల్వలను తొలగించి నూతన మురికి కాల్వల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు.

## డివైఎఫ్ఐ రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

*భువనగిరి, డిసెంబర్ 01 ప్రభాతవార్త :*



భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య యాదాద్రి భువనగిరి రాజకీయ శిక్షణా తరగతులను ఈ నెల 5,6 తేదీల్లో ఆలేరులో జరుగుతున్న సందర్భంగా జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ పేర్కొన్నారు. మండలంలోని అనాజిపురం గ్రామంలో రాజకీయ శిక్షణా తరగతుల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత యువతకు ఉపాధిలేక, ఉద్యోగంలేక పాలక ప్రభుత్వాలు ఎలాంటి ఉపాధి అవకాశాలు కల్పించకపోవడం వల్ల ఎటువైపు వెళ్లాలో తెలియని పరిస్థితుల్లో ఒక వైపు మతోన్మాదం, మరోవైపు ఉపాదిలేని జీవితం గడుపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షులు అబ్బుల్లాపురం వెంకటేష్, జిల్లా కోశాధికారి ఏదునూరి వెంకటేష్, మాజీ పాల సంఘం చైర్మన్ ఏదునూరి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ వ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని పెంచాలి

*మోటకొండూర్, డిసెంబర్ 01 ప్రభాతవార్త :*



ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో పోలీస్ వ్యవస్థపై నమ్మకాన్ని పెంచాలని ఏసిపి కోట నర్సింహారెడ్డి సిబ్బందికి సూచించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌ను గురువారం ఆయన సందర్శించి రికార్డులను పరిశీలించి, ఫిర్యాదు ఇవ్వడానికి పోలీస్ స్టేషన్‌కు వచ్చిన వారితో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణకు పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. పోలీస్ కమీషనర్ మహేష్ భగవత్ ద్వారా సేవా పథకాలు స్వీకరించి సిబ్బందిని అభినందించారు. పెండింగ్ కేసుల పరిష్కారంలో ఎస్ఐ మధుసూదన్ చూపుతున్న చర్యలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ దేవేందర్, సిబ్బంది మధు, సురేష్, ప్రభాకర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ రహిత సమాజం కోసం పాటుపడాలి

*అడ్డగూడూర్, డిసెంబర్ 01 ప్రభాతవార్త :*




డిసెంబర్ 1వ తేదిని ఎయిడ్స్ దినోత్సవంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా అడ్డగూడూర్ మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఎయిడ్స్ నిర్మూలన కొరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ పి.నరేష్‌కుమార్ మాట్లాడుతూ ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా సమాజం పట్ల ప్రతీ ఒక్కరూ బాధ్యతగా మనల్ని మనం రక్షించుకోవడం కోసం ఎయిడ్స్‌రహిత సమాజం కోసం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధామిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది ఏఎన్ఎంలు విజయ, లలిత, మరియరాణి, నాగమణి రమణ, వెంకటరమణతో పాటు ల్యాబ్ టెక్నీషియన్ నర్సయ్య, ఫార్మసిస్టు శివ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనాజిపురం పెద్దచెరువులో చేప పిల్లల పంపిణీ

*భువనగిరి, డిసెంబర్ 01 ప్రభాతవార్త :*

మండలంలోని అనాజిపురం గ్రామంలోని పెద్ద చెరువులో లక్ష చేప పిల్లలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న ఉచిత పిల్లల పంపిణీ కార్యక్రమం చాలా గొప్ప కార్యక్రమమని దీని వల్ల రాష్ట్రంలో మత్స్యకారులు బాగుపడాలని చేపట్టిన కార్యక్రమం విజయవంతం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్‌మెన్ రవినాయక్, ఫిషర్‌మెన్ నరేష్, సొసైటీ అధ్యక్షులు నర్ర నర్సింగ్‌రావు, ఉపసర్పంచ్ మైలారం వెంకటేష్, రామకృష్ణ, బాస్కర్, వెంకటేష్, ఆకుల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప పడిపూజ

*భువనగిరి, డిసెంబర్ 01 ప్రభాతవార్త :*



అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా అయ్యప్ప మహాపడిపూజ మహోత్సవాన్ని మున్సిపల్ పరిధిలోని రాయగిరి గ్రామానికి చెందిన కన్నెస్వామి బొజ్జ జగన్ సౌజన్యంతో మహేష్ గురుస్వామి ఆధ్వర్యంలో మహాపడి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి పూజ, అభిషేకాలు, అష్టోత్తర పూజలు నిర్వహించి అనంతరం భజనా సంకీర్తనలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి భక్తులకు అయ్యప్పస్వాములకు అన్నసంతర్పన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెండెం శ్రీను, చంద్రం, కల్లెం వెంకటేష్, పెదగాని శ్రీనివాస్, కొండం ఉపేందర్, చీరిక సురేష్, ఆకుల మహేందర్, పాశం శివానంద్, ఈదులకంటి కరుణాకర్, అడప నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పనుల్లో నాణ్యత పాటించాలి

*భువనగిరి, డిసెంబర్ 01 ప్రభాతవార్త :*



పట్టణంలో నూతనంగా వేస్తున్న రోడ్డు పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా పట్టణంలో బుధవారం రాత్రి జరుగుతున్న బిటి మెయిన్‌రోడ్డు పనులను ఆకస్మాత్తుగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు పనుల్లో ఎక్కడా జాప్యం పరిగినా అధికారులపై చర్యలు తీసుకుంటామని పనుల విషయంలో ఎక్కడా నిర్లక్ష్యం చేసినా సహించేది లేదన్నారు. పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన అంజనేయులు, పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షులు ఏవి కిరణ్‌కుమార్ తదితులు పాల్గొన్నారు.

## ఈ నెల 3న శ్రీకాంతచారి వర్ధంతి సభ

*మోత్కూర్, డిసెంబర్ 01 ప్రభాతవార్త :*

మోత్కూర్ మండలం పొడిచేడు గ్రామంలో ఈ నెల 3న ఉదయం 10 గంటలకు తెలంగాణ మలి దశ ఉద్యమ అమరుడు ఆసోజు శ్రీకాంతాచారి 13వ వర్ధంతి సభను నిర్వహిస్తున్నామని మోత్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కొనతం యాకూబ్‌రెడ్డి, టిఆర్ఎస్ జిల్లా నాయకులు తీపిరెడ్డి మేఘారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్ తెలిపారు. గురువారం మోత్కూర్ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన



అమరుడు శ్రీకాంతాచారి అని ఆయన వర్ధంతిని టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నట్లు ఈ కార్యక్రమానికి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ సభను విజయవంతం చేయాలని అడ్డగూడూర్, మోత్కూర్ మండలాల కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ కార్యదర్శులు గిరగాని శ్రీను, గజ్జి మల్లేశం, రైతుబంధు మండల అధ్యక్షులు కొండా సోమల్లు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు రాంపాక నాగయ్య, బిసిసెల్ అధ్యక్షులు పానుగుల విష్ణుమూర్తి, ఉపసర్పంచ్ కప్పె వెంకటేష్, ఎస్సి, ఎస్టి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ జిల్లా మెంబర్ దాసరి తిరుమలేష్, కూరెళ్ల పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల చెంతకు కార్పొరేట్ వైద్యం

## టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

*దేవరకొండ, డిసెంబర్ 1, ప్రభాతవార్త:*

పేద ప్రజల చెంతకు కార్పొరేట్ వైద్యం అందించడం ప్రభుత్వం లక్ష్యమని టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు, గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దేవరకొండ నియోజకవర్గం వివిధ మండలాలకు చెందిన ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన రూ. 6.50 లక్షల రూపాయల చెక్కులను వారికి ఎమ్మెల్యే అందజేశారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు, సీఎం సహాయ నిధి పేద ప్రజలకు వెలుగులు నింపుతుంది అని అన్నారు, ఆపదలో సీఎం



సహాయనిధి ఆపద్బంధువునిగ ఆదుకుంటుంది అని ఆయన తెలిపారు, మానవతా దృక్పథంతో సీఎం కేసీఆర్ దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఆర్థిక సహాయాన్ని మంజూరు చేస్తున్నారని పేర్కొన్నారు, వైద్య చికిత్స చేసుకోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఎన్నో కుటుంబాలకు ఈ ఫండ్ ఆసరాగా నిలుస్తుంది అన్నారు, బాధితులు అవసరమైన సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్ ను సద్వినియోగపరుచుకోవాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మార్పాకుల అరుణ సురేష్ గౌడ్, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, సర్పంచ్ లోకసాని తిరుపతయ్య, టిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు, టిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ, జెల్ల రేణు గౌడ్, కసిరెడ్డి రవీందర్ రెడ్డి, వంకునావత్ బిక్కు, రేపాని ఇద్దయ్య, సామల రవి, ఎస్.కె బషీర్, రాజ్ కుమార్, దూడ బావోజి, రవి, శంకర్ నాయక్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# మండల సాధన కోసం సూదగాని హరిశంకర్ గౌడ్ రూ.50 వేలు విరాళం

*రాజాపేట, డిసెంబర్ 1, ప్రభాతవార్త:*

యాదాద్రి బువనగిరి జిల్లా, రాజపేట మండలం ,పోట్టి మర్రి చౌరస్తా లో రఘునాథ పురంను నూతన మండలంగా ఎర్పాటును కాంక్షిస్తూ మండల సాధన కమిటి జె.ఎ.సి అధ్వర్యంలో గ్రామ సర్పంచ్ గాడిపల్లి శ్రవణ్ కుమార్ అధ్యక్షతన వహించిన రిలే నిరాహారదీక్ష గురువారం నాటికి114 రోజుకు చేరింది ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్ సంఘీభావం తెలిపి,దీక్షకు తన సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్బంగా హరిశంకర్ గౌడ్ మాట్లాడుతూ రఘునాథపూరం కి మండలం కావలసిన అన్ని అర్హతలూ ఉన్నాయన్నారు మండల సాధన కోసం దాదాపు 11 గ్రామాల సర్పంచ్ లు ఏకగ్రీవం గా తీర్మానం చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు పరిపాలన వికేంద్రీకరణ లో భాగంగా వెసులుబాటు కోసం ప్రభుత్వం చొరవ తీసుకోని రఘు నాథపురం పరిసరాల గ్రామాలన్ని కలుపుకోని



కొత్త మండలంగా ప్రకటించాలని కోరారు. మండల ఏర్పాటు కోసం రాష్ట్ర ముఖ్య మంత్రి కి, గవర్నర్ లకు, సంబంధించిన మంత్రుల వరకు పోస్ట్ కార్డ్ ఉద్యమం చేపట్టాలని పిలుపునిచ్చారు. స్థానిక ఎమ్మెల్యే , స్థానిక యమ్.పి లు చొరవ తీసుకోని మండల ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు . ఇచ్చిన మాట ప్రకారం మండల సాధన కోసం యాభై వేల(50,000) రూపాయలు మండల సాధన జె.ఏ.సి కమిటీ సబ్యులకు బి.జె.పి రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్ అందజేశారు.ఈ కార్యక్రమంలో బి.జె.పి రాష్ట్ర నాయకులు పడాల శ్రీనివాస్ , యమ్.పి.టి.సి బుడిగె రేణుక పెంటయ్యగౌడ్, ఉపసర్పంచ్ పల్లె ప్రవీణ్ గౌడ్ ,చిన్న గౌరయ పల్లి ఉప సర్పంచ్ గంజి పాండు ,మాజీ సర్పంచ్ గుర్రం సిది రాములు , రాజకీయ విశ్లేషకులు వి.సుదర్శన్ రెడ్డి , రాజపేట మండల బి.జె పి ఉపాధ్యక్షులు గుజ్జ రామ చంద్రం ,బి.జె.పి గ్రామ శాఖ అధ్యక్షులు కటికం నగేష్,నల్ల వెంకటేష్ , కటికం వెంకటేష్ , కటికం పాండు, మాచన క్రిష్ణ , కలకోంట్ల పోషయ్య , కలకోంట్ల కొమరయ్య ,యెలగందుల వెంకటేష్, బల్ల మురళి, మాచన రాము, పల్లె నరేందర్, సుదగాని క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిట వరం

*తుంగతుర్తి, డిసెంబర్ 1, ప్రభాతవార్త:*

ఆపత్కాలంలో ఉన్న వారిని ఆదుకునేందుకు కెసిఆర్ ప్రవేశపెట్టిన సీఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిట గొప్ప వరమని ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు. టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు తెలంగాణ ప్రభుత్వం అంది స్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరంలా మారిందని ఎంతో మంది నిరుపేద ప్రజలకు వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధి నుండి రిలీఫ్ ఫండ్ ఖీ ఒవీఅ ల



ద్వారా ఆర్థిక సహాయం అందుతోందని, అన్నారు. వైద్యం చేయించుకునే ఆర్థిక స్తోమత లేని ప్రజలందరు సీఎం రిలీఫ్ ఫండ్ సేవలను వినియోగించుకోవాలని అన్నారు.. ప్రత్యేక చొరవ తీసుకొని సీఎం సహాయ నిధి ద్వారా తమకు అందించిన ఆర్థిక సహాయానికి బాధిత కుటుంబాలు ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ మేరకు తుంగతుర్తి గ్రామానికి చెందిన పి . సునీతకు 30,500. వెంపటి గ్రామానికి చెందిన పొన్నం కిషోర్కు 26 వేల రూపాయలు. రమణ బోయిన అవిలయ్య కు 50 వేల రూపాయలు. రామన్నగూడెం తండా కు చెందిన గుగులోతు సాయికుమార్కు 30 వేల రూపాయలు చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుండ గాని రాములు గౌడ్ గ్రంథాలయ చైర్మన్ గోపగాని రమేష్ గౌడ్ ప్రధాన కార్యదర్శి కటకం వెంకటేశ్వర్లు తునికి సాయిలు ఎంపిటిసి నరేష్ బత్తుల జలంధర్ రాములు తదితరులు పాల్గొన్నారు

# సబ్ జూనియర్ అథ్లెటిక్ పోటీలకు మద్దిరాల బాలికలు

*మద్దిరాల, డిసెంబర్ 1, ప్రభాతవార్త:*

ఎనిమిదవ తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్-జూనియర్ అథ్లెటిక్ పోటీలకు మద్దిరాల బాలికలు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయులు ఆర్ రమేష్ అన్నారు. గురువారం జిల్లా పరిషత్తు పాఠశాల లో ఆయన మాట్లాడుతూ డిశంబర్5 , 6 తేదీలలో గచ్చిబౌలి లోని జి యం సి బాలయోగి స్టేడియంలో నిర్వహించే అథ్లెటిక్ పోటీలకు ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల బాలికలు కె ప్రసన్న , కె సమత , ఎన్ దివ్య , కె మానస లు ఎంపిక కావడం సంతోషం అన్నారు. వారికి మంచి కోచింగ్ నిచ్చి అథ్లెటిక్



ఆణిముత్యాలు గా తయారు చేసిన జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షులు గడ్డం వెంకటేశ్వరు, వ్యాయామ ఉపాధ్యాయులు పి వెంకటేశ్వర్లు ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ యం సి చైర్మన్ లు ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి దళిత బంధం అందజేయాలి

*మద్దిరాల, డిసెంబర్ 1, ప్రభాతవార్త:*



అర్హులైన ప్రతి ఒక్కరికి దళిత బందు అందజేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కల అవిల మల్లు అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అర్హులకు కాకుండా అప్పటికప్పుడు టిఆర్ఎస్ పార్టీలో చేరుతున్న వారికి దళిత బంధు ఇవ్వడామేమిటని అన్నారు. ఎలాంటి భూమి లేని,నిరుపేదలకు అందజేయాలనీ అన్నారు.గ్రామంలో ఉన్న ప్రతి పేదవాడికి దళతా బందును ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామానికి ఒకరిదరికి ఇచ్చి చేతులు దులుపుకునే ప్రయత్నం చేతున్నారని దుయ్యబట్టారు. ఎన్నికలో లబ్ది పొందడానికి దళితబందును సాకుగా చుపుతున్నారని తెలిపారు. ఈ సమావేశంలో కొరివి గంగయ్య, ఇరుగు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ జిల్లా కార్యదర్శిగా ఎండీ మాస్యూద్

*ఆలేరు టౌన్, డిసెంబర్ 1, ప్రభాతవార్త:*



ఆలేరు పట్టణ కేంద్రంలో 8వ వార్డుకు భరత్ నగర్కు చెందిన ఎండీ మాస్యూద్‌కు యాదాద్రి బువనగిరి జిల్లా మైనార్టీ కార్యదర్శిగా మైనారిటీ జిల్లా అధ్యక్షులు ఎండీ మజర్ గురువారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ, నా నియామకానికి సహకరించిన బువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి , డీసీసీ ప్రెసిడెంట్ కుంభం అనిల్ కుమార్ రెడ్డి , టీపీసీసీ మెంబర్,ఆలేరు నియోజకవర్గ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య, టీపీసీసీ సెక్రటరీ జనగాం ఉపేందర్ రెడ్డి , అధికార ప్రతినిధి శోభరణి , డీసీసీ మహిళా అధ్యక్షులు నీలం పద్మ ,ఎంపీపీ అశోక్ , టౌన్ అధ్యక్షులు ఎం ఏ ఏజాస్ , మండల్ అధ్యక్షులు కొండ్రాజు వెంకటేశ్వర్లురాజ్, సింగల్ విండో డైరెక్టర్ సాగర్ రెడ్డి, మాజి ఎంపీటీసీ జైనుదిన్, జిల్లా కార్యదర్శి వల్లెపు ఉప్పలయ్య,మరియు కాంగ్రెస్ నాయకులకు, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# డివైఎఫ్ఐ రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి

*ఆలేరు టౌన్, డిసెంబర్ 1, ప్రభాతవార్త:*



భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ జిల్లా 5,6, రాజకీయ శిక్షణ తరగతులు విజయవంతం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి బుగ్గ నవీన్, గడ్డం వెంకటేష్ లు అన్నారు. గురువారం పట్టణంలో గోడ రాతలను పరిశీలిస్తూ అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుతం యువతకు ఉపాధి లేక, ఉద్యోగం లేక, పరిపాలిస్తున్న పాలక ప్రభుత్వాలు ఎలాంటి ఉపాధి అవకాశాలు కల్పించకపోవడం వల్ల యువత ఎటువైపు వెళ్ళాలో తెలియని పరిస్థితులలో ఒకవైపు మతోన్మాదం, మరోవైపు ఉపాధి లేని జీవితం గడుపుతున్నారు. ఈ నేపథ్యంలో యాదాద్రి బువనగిరి జిల్లా వ్యాప్తంగా యువతను సమీకరించి రెండు రోజులపాటు మేధావి వర్గంతో రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నమని తెలిపారు. వీరితోపాటు రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరు బాలరాజు, ఆవాజ్ జిల్లా అధ్యక్షులు ఎంఎ ఇక్బాల్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దూపటి వెంకటేష్, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి బోనగిరి గణేష్, డివైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు సిరిగిరి సారయ్య, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# 100 పడకల ఏరియా ఆసుపత్రి మంజూరి పట్ల పాలాభిషేకాలు

*యాదగిరిగుట్ట, డిసెంబర్ 1, ప్రభాతవార్త:*



యాదగిరిగుట్టలో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి..ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏరియా ఆసుపత్రి గా మారుస్తూ జీవో జారీ చేసిన సందర్భంగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి పాదాల(కమాన్) వద్ద గురువారం ముఖ్యమంత్రి కేసీఆర్,మంత్రులు కేటీఆర్,హరీష్ రావు, జగదీష్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీమతి గొంగిడి సునిత మహేందర్ రెడ్డిల చిత్ర పటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కర్రే వెంకటయ్య, మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధా హేమేందర్ గౌడ్, టిఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు పెల్లిమెల్లి శ్రీధర్ గౌడ్ , జనరల్ సెక్రెటరీ పాపట్ల నరహరి, గుండ్లపల్లి భరత్ గౌడ్ సుడుగు శ్రీనివాసరెడ్డి, మిట్ట వెంకటయ్య, చుక్కల సత్యం, ముక్కెర్ల సతీష్ యాదవ్, గుండపల్లి లింగం గౌడ్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# బాలిక సాధికారతకు లింగ వివక్షత అడ్డంకి

*నూతనకల్, డిసెంబర్ 1, ప్రభాతవార్త:*



మహిళలు బాలికల ఎదుగుదలకు లింగ వివక్షత అడ్డంకిగా మారిందని ఎంవీ ఫౌండేషన్ మండల బాధ్యులు చిప్పలపల్లి రవి అన్నారు. గురువారం మండల పరిధిలోని గుండ్ల సింగారం కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలలో ఎంవీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థినిలకు లింగ సమానత్వం పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి వేతనం లేని ఇంటి వంట పనులు లేదా తక్కువ వేతనం వచ్చే పనులను మహిళల చేత చేయించడం,వేతనం వచ్చే పనులను మగవారు చేయటం ద్వారా కుటుంబంలో వివక్షతను తెలుపుతుందని అన్నారు. ఇంటి చాకిరి ఒక్క మహిళ బాధ్యత కాదని ఇంటి మొత్తం బాధ్యతగా అందరూ పెంచుకోవాలని, బయట సంచారం సమయంలో బాలికలు మహిళల పై ఆంక్షలు విధించి స్వేచ్ఛను హరించటం తగదని తెలిపారు. లింగ వివక్షతను వ్యతిరేకిస్తూ వార్తాపత్రికలు టీవీ సినిమాలలో ప్రకటనలు ఉండాలని, టీవి సీరియల్ మరియు సినిమాలలో మహిళలను విలన్లుగా ,శక్తి లేనివారిగా చూపటం తగదని అన్నారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ మాధవి, ఎంవీ ఫౌండేషన్ ఆర్గనైజర్ సంగినేని రాధిక విద్యార్థినిలు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ రహిత సమాజం కోసం కృషి చేయాలి

## మండల వైద్యాధికారి శివప్రసాద్




*మోతె, డిసెంబర్ 1, ప్రభాతవార్త:*

ఎయిడ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని వైద్యాధికారి డాక్టర్ శివప్రసాద్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ఎయిడ్స్ డే సందర్భంగా మెయిన్ రోడ్‌పై ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ సురక్షితం కాని లైంగిక సంపర్కం మరియు పరిక్షించబడని రక్త మార్పిడి వలన ఈ ఎయిడ్స్ వ్యాధి వస్తుందని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడకుండా తమ భవిష్యత్తును చక్కదిద్దుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ ఎన్ సీత, సూపర్వైజర్ కమలమ్మ ,స్టాఫ్ నర్స్ శ్రీదేవి ,ఎల్ టి, ఫార్మసిస్ట్, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధి తెరాస ప్రభుత్వ లక్ష్యం

*తుంగతుర్తి, డిసెంబర్ 1, ప్రభాతవార్త:*



రాష్ట్రంలోని అన్ని వర్గాల అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని నియోజకవర్గ కార్మిక విభాగం అధ్యక్షులు గౌడ్ చర్ల సత్య నారాయణ గౌడ్ అన్నారు గురువారం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర సమితి కార్మిక విభాగం భవన నిర్మాణ సంఘం ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికుల ఆత్మీయ సమావేశం లో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం కార్మికుల సంక్షేమం ను దృష్టి లో ఉంచుకొని ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను, భీమా పథకాలను గురుంచి అవగాహన కల్పించారు. తెలంగాణ ప్రభుత్వం దేశంలో ఏ రాష్ట్రం లో లేని విధంగా కార్మిక లోకానికి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరిగింది తెలంగాణ రాష్ట్రము ఏర్పాటు తరువాత తుంగతుర్తి నియోజకవర్గానికి మొట్ట మొదటి ఎమ్మెల్యేగా ఎన్నికై నాటి నుండి నేటి వరకు నియోజక వర్గ అభివృద్ధి, ప్రజాసేవే తన తత్వం గా కార్మిక సంక్షేమమే తన లక్ష్యం గా నిరంతరం శ్రమిస్తున్న గొప్ప సంకల్ప కార్యసాధకుడు ఎ మ్మెల్యే డా. గాదరి కిశోర్ కుమార్ అని అన్నారు. గతంలో ఏ నాయకుడు కూడ కార్మికులను పట్టించుకున్న పాపనే పోలేదు కానీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ కార్మిక రంగాన్ని నమ్ముకున్న వివిధ రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు ఎల్లవేళలా సహాయ సహకారాలను అందిస్తున్నారని అన్నారు. ఆపదలో ఉన్న భవన నిర్మాణ, హమాలీ, ట్రాన్స్పోర్ట్, పారిశుధ్య కార్మికులను అక్కున చేర్చుకొని ఆదుకునే మంచి మానవత్వం నాయకుడు అని అన్నారు. భవన నిర్మాణ రంగం లో పనిచేస్తున్న కార్మికులకు సంక్షేమ, బీమా పథకాల ఆవశ్యకత తెలియజేసి కొంతమంది భవన నిర్మాణ కార్మికులకు లేబర్ ఇన్సూరెన్సు కార్డ్స్ తన సొంత ఖర్చులతో అందించారు , ఈ కార్యక్రమంలో తెరాస కార్మిక విభాగం మండల అధ్యకుడు బోనుకూరి శ్రీను, మండల ప్రధాన కార్యదర్శి కోడిదల వెంకన్న, ఉపాధ్యక్షులు బద్రు, గాదరి వెంకటేశ్వరులు,జాజుగాల్ల రాజు, పర్శరాం, మల్లెపాక రాములు ఇరు నాయక్, రాములు హన్మంతు లోక్య, సీతారాములు, దేవా భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి గొప్ప వరం

*రాజాపేట, డిసెంబర్ 1, ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రాజపేట మండలంనకు మంజూరి అయిన 57 కల్యాణ లక్ష్మి చెక్కులను గురువారం రాజాపేట మండలంలోని రేణిగుంట బేగంపేట చల్లూరు రఘునాథపురం దూది వెంకటాపురం లక్ష్మక్క పల్లి పారుపల్లి నేమిల గ్రామాలలో 30 చెక్కులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎంపీపీ బాలమణి యాదగిరి గౌడ్, జడ్పిటిసి చామకూర గోపాల్ గౌడ్, రెవెన్యూ సిబ్బంది ఆర్ఐ సలీం, విజిలెన్స్ బోర్డు మెంబర్ సంధిల భాస్కర్ గౌడ్, మదర్ డైరీ డైరెక్టర్ చింతలపూరి వెంకట్ రామ్ రెడ్డి, ఆర్కాల గాల్ రెడ్డి, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నాగిర్తి రాజిరెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి జిల్లా బిక్షపతి గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ చింతలపూరి భాస్కర్ రెడ్డి, ఎర్ర గోకుల జశ్వంత్, సట్టు తిరుమలేష, కోరుకొప్పుల వెంకటేష్ గౌడ్, బూరుగు భాగ్యమ్మ నర్సి రెడ్డి,ఎర్ర గోకుల రాజు, పంబ కరుణాకర్,లేగల శ్రీలత,వంచ వీరారెడ్డి, గాడిపల్లి శ్రవణ్ కుమార్, పల్లె ప్రవీణ్ గౌడ్, రామిండ్ల నరేందర్, కటకం వెంకటేశం, కటకం స్వామి, కొండం రాజు, పస్పరి ధనలక్ష్మి విష్ణు, ఇంజ లక్ష్మి, పెరుమాండ్ల కిషన్, ఎడ్ల స్వరూప రామచంద్ర రెడ్డి, రాపోలు లక్ష్మారెడ్డి, మేక వెంకటేశ్వర రెడ్డి,ఎండి యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికులకు ప్రమాద బీమా 10 లక్షలు ఇవ్వాలి

*మోతే, డిసెంబర్ 1, ప్రభాతవార్త:*



భవన నిర్మాణ కార్మికులకు ప్రమాద బీమా 10 లక్షలు ఇవ్వాలని భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు ఒగ్గు సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మోతే మండల పరిధిలోని రావి పహాడ్ గ్రామంలో నిర్వహించిన భవన నిర్మాణ కార్మిక సంఘం గ్రామ కమిటీ సమావేశానికి హాజరై ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత మేడే సందర్భంగా భవన నిర్మాణ కార్మికులకు మోటార్ సైకిల్ లు ఇస్తామని వాగ్దానం చేసిందని, ఇచ్చిన హామీని నేటికీ అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదం వల్ల మృతి చెందిన భవన నిర్మాణ కార్మికునికి 10 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా, సాధారణ మరణం చెందిన వారికి ఐదు లక్షల రూపాయలు, వివాహ ప్రసూతి కానుకలకు లక్ష రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మిక వర్గానికి నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్ ను వెంటనే రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. 50 సంవత్సరాలు నిండిన భవన నిర్మాణ కార్మికులకు ఐదువేల రూపాయల పింఛన్ మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభు త్వాన్ని కోరారు. అర్హత కలిగిన భవన నిర్మాణ కార్మికులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల సహాయ కార్యదర్శి కంకణాల అంజి ,బడే సాబ్, హుస్సేన్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఎయిడ్స్ డే

*తుంగతుర్తి, డిసెంబర్ 1, ప్రభాతవార్త:*




నేటి యువత చెడు వ్యాసం చెడు వ్యసనాల బారిన పడకుండా తమ భవిష్యత్తు చక్కదిద్దుకోవాలని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎస్ ఓంకార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని డీజిఆర్ఎం కళాశాలలో ఎయిడ్స్ వ్యాధిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ మేరకు విద్యార్థులకు వ్యాసరచన పోటీల నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ ఎండి నజీర్ అధ్యాపకులు బండి కిరణ్. వెంకట్ రెడ్డి. యాకయ్య. కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా పోలీస్ కృష్ణయ్య 13వ వర్ధంతి వేడుకలు

*దేవరకొండ, డిసెంబర్ 1, ప్రభాతవార్త:*



దేవరకొండ పట్టణంలో గురువారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు పోలీస్ కిష్టన్న 13వ వర్ధంతి సందర్భంగా స్థానిక కోదండ రామాలయం అమరవీరుల స్తూపం వద్ద వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం పట్టణ అధ్యక్షులు రాస మల్ల నాగయ్య, ప్రధాన కార్యదర్శి రెడ్డి శంకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు జింకల రవికుమార్, మండల అధ్యక్షులు బూతుపల్లి శ్రీను, వర్కింగ్ ప్రెసిడెంట్ పంగా అజయ్, కోశాధికారి కొప్పరి శ్రీను, సహాయ కార్యదర్శి జింకల మధు, తోటపల్లి రాంబాబు, జింకల శంకర్, పర్వతాలు, శ్రీను, పాల్గొన్నారు,

# ఎమ్మెల్యే సునిత షర్మిలకు క్షమాపన చెప్పాలి

**భువనగిరి, డిసెంబర్ 01 ప్రభాతవార్త :**

ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునితా వైఎస్ షర్మిలకు బహిరంగ క్షమాపన చెప్పాలని వైఎస్ఆర్‌టిపి జిల్లా అధ్యక్షులు మహ్మద్ అతహార్ డిమాండ్ చేశారు. స్థానిక రహదారి బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే గొంగిడి సునితా ఆలేరు అభివృద్ధి మాట్లాడాలని అంతేకాని నియోజకవర్గాన్ని గాలికొదిలేసి ప్రజాసమస్యలు తెలుసుకోవడానికి పాదయాత్ర చేస్తున్న షర్మిలపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సబబుకాదన్నారు. తెరాస పార్టీ నాయకులకు ఆంధ్ర, తెలంగాణ అంశం తప్ప ప్రజా సమస్యలు పట్టవా అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ దత్త గ్రామం వాసాలమర్రి ఆలేరు నియోజకవర్గ పరిధిలో వస్తుందని ఆ గ్రామంల ప్రభుత్వ పాఠశాల భవనం సరిగ్గాలేదని ఒక ట్రస్ట్ వారు వచ్చి ప్రభుత్వ పాఠశాల మరమ్మత్తులు చేయించారని ఆరోపించారు. గత ఎనిమిది సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా ఉండి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధగా అని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో జిల్లా



మహిళా అధ్యక్షురాలు కరనం పద్మ, జిల్లా ఎస్సిసెల్ అధ్యక్షులు కరకాల రమేష్, మైనార్టీ సెల్ అధ్యక్షులు షకీల్, పట్టణ అధ్యక్షులు సాయినివాస్, పట్టణ మైనార్టీసెల్ అధ్యక్షులు వాహెద్, యూత్ కార్యదర్శి రాఖేష్, వసీం, అసద్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఎమ్మెల్యేరాక

**బొమ్మలరామారం, డిసెంబర్ 01 ప్రభాతవార్త :**

మండలంలోని రామస్వామితండా గ్రామ పంచాయతీ నుండి కోమటికుంట తండా వరకు హెచ్ఎండిఏ నిధుల నుండి బీటి రోడ్డు శంకుస్థాపన చేయడానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గొంగిడి సునితామహేందర్‌రెడ్డి రాను న్నారని గురువారం జరిగిన విలేకర్ల సమావేశంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పోలగొని వెంకటేశ్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సింగిల్‌విండో డైరెక్టర్లు, మార్కెట్ కమిటి డైరెక్టర్లు, ఉపసర్పంచ్‌లు, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# శ్రీ చైతన్య కళాశాల ఫ్రెషర్స్‌డే వేడుకలు

**భువనగిరి, డిసెంబర్ 01 ప్రభాతవార్త :**



శ్రీ చైతన్య జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలను గురువారం వైఎస్ఆర్ గార్డెన్స్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా కళాశాల చైర్మన్ గడ్డం శ్రీనివాస్, వైస్ చైర్మన్ బచ్చు రాజేష్, కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్‌కుమార్, హార్ట్ ఆఫ్ లివింగ్ స్టేట్ మెంబర్ బాలయ్య, రవివర్మ, సాయిరాంలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ ఉజ్వల భవిష్యత్తు మీ ముందు ఉందని మీ ప్రయత్నం ప్రతిక్షణం మీ లక్ష్యం కోసం అయి ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎన్‌విడి నాగేశ్వర్‌రావు, డైరెక్టర్లు ఎంపాల కొండల్‌రెడ్డి, కొరటికంటె శ్రీధర్, పోతురాజు కృష్ణ, తుమ్మ యాగస్వామి, అద్యాపకులు మల్లేశ్, చంద్రశేఖర్, పరుశురాం, సంతోష్, జోసెఫ్, రాజు, సోమరాజు పాల్గొన్నారు.

# ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలి

**వలిగొండ, డిసెంబర్ 01 ప్రభాతవార్త :**

మండలంలోని పులిగిల్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఖాళీగా ఉన్న తెలుగు ఉపాద్యాయ పోస్టులను భర్తీ చేయాలని, విద్యార్థులకు అసౌకర్యంగా ఉన్న ప్రాహరి గోడను నిర్మించాలని డివైఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షులు కవిడె సురేష్, మండల కార్యదర్శి జానబోయిన యాదగిరిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పులిగిల్ల గ్రామ కమిటి సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పదే పదే బంగారు తెలంగాణ నిర్మాణం చేస్తామని చెబుతున్నారు కానీ అది సాధ్యం కావాలంటే ముందు విజ్ఞాన తెలంగాణ రావాలని కానీ పేద, మధ్య తరగతి ప్రజలు పిల్లలు



చదువుకునే పాఠశాలలో కనీస సౌకర్యాలు ఏర్పర్చాలన్నారు. అలాగే పులిగిల్ల నుండి కంచనపల్లి రోడ్డు పెద్ద పెద్ద గుంతలతో కంకరతేలి ప్రమాధబరితంగా మారిందని వెంటనే బీటి రోడ్డుగా మార్చాలన్నారు. ఈ సమావేశంలో మండల సహాయ కార్యదర్శి వేముల జైపాల్, గ్రామశాఖ అధ్యక్షులు వేముల వంశి, కార్యదర్శి వడ్డెమాన్ మదు, వరికుప్పల నర్సింహా, వేముల రామకృష్ణ, లక్ష్మణ్, అఖిల్, శివ, రంజిత్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మలకు ప్రత్యేక నిధి ఏర్పాటు చేయాలి

**భువనగిరి, డిసెంబర్ 01 ప్రభాతవార్త :**

విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మలకు ప్రత్యేక ఫైనాన్స్ కార్పోరేషన్ ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ విశ్వబ్రాహ్మణ,విశ్వకర్మ సంఘం జాయింట్ సెక్రెటరీ, యాదాద్రి జిల్లా స్వర్ణకార సంఘం జిల్లా అద్యక్షులు కొండపర్తి బాలాచారి, ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. విశ్వకర్మలకు ప్రత్యేక కార్పోరేషన్‌తో పాటు కుల వృత్తుల్లో ఉన్నవారికి ప్రమాద బీమాతో పాటు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, విశ్వకర్మ, స్వర్ణకార వృత్తివారికి ఆదునికి పద్దతుల్లో చేయడానికి డెవల్మెంట్ పార్కును ఏర్పాటు చేయాలని 50 సంవత్సరాలు నిండిన ప్రతీ విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మలకు ప్రతీనెల రూ.3000 జీవనబృతి కల్పించాలని కోరారు. రెడిమెడ్ వ్యవస్థలను కట్టడి చేసి విశ్వబ్రాహ్మణులకు, చేతివృత్తిదారులకు పని కల్పించాలన్నారు. ఈ నెల 3న మలిదశ తొలి అమరుడు శ్రీకాంతచారి వర్ధంతి వేడుకలను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.

# ఎమ్మెల్యే గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**మోత్కూర్, డిసెంబర్ 01 ప్రభాతవార్త :**

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌ను 3వ సారి అత్యధిక మెజారిటీతో గెలిచే విధంగా టిఆర్ఎస్ కార్యకర్తలు కృషి చేయాలని మార్కెట్ కమిటి చైర్మన్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్ కోరారు. గురువారం పొడిచెడు గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశానికి వారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పార్టీ చేసే అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను టిఆర్ఎస్ కార్యకర్తలు ప్రజల్లోక్తి తీసుకెళ్లి విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పేలపుడి మదు, బోయపల్లి సైదులు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు రాంపాక నాగయ్య, టిఆర్ఎస్ జిల్లా నాయకులు పేలపూడి సత్యనారాయణ చౌదరి, సింగిల్‌విండో వైస్ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, సుక్క వెంకన్న, బండా రాంనర్సయ్య, కప్ప మల్లేశం, జిట్టా లక్ష్మయ్య, జిట్టా బిక్షం, దొండ యాదగిరి, కడమంచి రమేష్, ఒర్సు నాగులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ ర్యాలీ

**భువనగిరి, డిసెంబర్ 01 ప్రభాతవార్త :**



ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా గురువారం యాదాద్రి భువనగిరి జిల్లాలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం ఆద్వర్యంలో ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా హాస్పిటల్ నుండి స్థానిక వెటర్నరీ హాల్ వరకు నిర్వహించారు. తర్వాత వెటర్నరీ హాల్‌లో సమావేశం ఏర్పాటు చేసి జిల్లాస్థాయి క్విజ్ పోటీలను నిర్వహించి విజేతలకు అవార్డులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి టిబి ముక్త్, భారత్ అభియాన్‌లో బాగంగా క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్స్ స్వచ్చందంగా దాత స్వర్ణకుమారి సహాయంతో క్షయ నివారణ అధికారి డాక్టర్ వై.పాపారావు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎయిడ్స్ నయంత్రణ అధికారి వై.పాపారావు, కోఆర్డినేటర్ వినోద్, డిసిహెచ్ఓ చిన్నానాయక్, డైరెక్టర్ ఎస్ నాగరాజు, పి.పరనికుమార్, జ్యోతిబాయి, సతీస్‌కుమార్, ఎం.సైదులు, ముత్యాలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# నమిలలో శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్ని కళ్యాణ ఉత్సవాలు ప్రారంభం

**రాజపేట, డిసెంబర్ 1, ప్రభాతవార్త:**

రాజాపేట మండలం నమిల గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్ని కళ్యాణ ఉత్సవం, శ్రీ కంఠమహేశ్వర సురమాంబ దేవి, వనమైసమ్మ తల్లి ఉత్సవాలు అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. తోరణాల అలంకరణ, మాల ధారణ ,విగ్రహాల ఊరేగింపు, జలాధివాసం, ఊరేగింపు కార్యక్రమాలతోపాటు గురువారం రాత్రి గౌడ పురాణ కథ నిర్వహించారు. ఈ సందర్భంగా కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రికలు ముద్రించి ఆహ్వానం పలికారు. వారం రోజులపాటు 7వ,తేదీ వరకు జరిగే ఈ కార్యక్రమాల సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.



పచ్చని తోరణాలు, పూలమాలలు, రంగులతో ఆలయాలను అలంకరించారు. బంధువులు, ఆప్తులు, నాయకులను, స్నేహితులను ఆహ్వానించారు. దీంతో గ్రామంలో కోలాహలం నెలకొంది. స్వాగత తోరణాలు విద్యుత్ దీపాల అలంకరణలతో ఆహ్వానం పలుకుతున్న గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో అవసరమైనటువంటి ఏర్పాట్లు చేస్తున్నారు.

# గీత కార్మికులకు ఆర్ధిక సహాయం

**ఆత్మకూర్(ఎం), డిసెంబర్ 01 ప్రభాతవార్త :**



మండలంలోని పారుపల్లి ఆత్మకూర్‌కు చెందిన గీత కార్మిక కుటుంబాలకు బీసి కార్పోరేషన్ జిల్లా అధికారి యాదయ్య ప్రభుత్వం నుండి మంజూరైన ఆర్ధిక సహాయాన్ని గురువారం అందజేశారు. మండల కేంద్రానికి చెందిన గీత కార్మికుడు బబ్బూరి శ్రీనివాస్‌కు రూ.15 వేలు, పారుపల్లికి చెందిన అతికం శ్రీనివాస్ గౌడ్ మృతిచెందడంతో అతని బార్య రాములమ్మకు రూ.25 వేల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.జయరాములు, జిల్లా గౌరవ అధ్యక్షులు గడ్డం దశరథ గౌడ్, మండల అధ్యక్ష, కార్యదర్శులు రంగ సత్యనారాయణ, పర్కాల అంజయ్య గౌడ్, పంజాల నర్సయ్య, పొన్నగాని జహంగీర్, బాల్‌రాజు, స్వామి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ నివారణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి

*మిర్యాలగూడ అర్బన్, డిసెంబర్ 1 ప్రభాతవార్త*

ఎయిడ్స్ నివారణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని సామాజికవేత్త డాక్టర్ జాడి రాజు అన్నారు. గురువారం ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా స్థానిక కెఎన్ఎం ప్రభుత్వ డిగ్రీకళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ల అధ్వర్యంలో ప్లేకార్డ్స్ చేతబూని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎయిడ్స్‌కు మందు లేదని, నివారణే మార్గమని, ఎయిడ్స్ రోగుల పట్ల దయ, జాలి చూపించాల్సి తప్ప అసమానతలు ప్రదర్శించవద్దన్నారు. అనంతరం జిల్లా ఎయిడ్స్ కంట్రోల్ సొసైటి అధ్వర్యంలో నిర్వహించిన కిజ్‌పోటీల్లో ద్వితీయ బహుమతి సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ వెంకటరమణ, నర్సింగ్ కోటయ్య తదితరులు అభినందించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ కో-ఆర్డినేటర్ బిక్షమయ్యగౌడ్, కో-ఆర్డినేటర్ రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్వర్యంలో ప్రపంచ




ఎయిడ్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ 1,2 యూనిట్ అధికారులు ఎం.పద్మ, వెంకటరమణల అధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ధన్‌రాజ్ అధ్వర్యంలో నిర్వహించిన అవగాహన ప్రముఖ వైద్యులు డాక్టర్ ముఝ్వా రామారావు మాట్లాడుతూ ఎయిడ్స్ పట్ల అప్రమత్త అన్నారు.

## అరబెట్టిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించాలి

*త్రిపురారం, డిసెంబర్ 1 ప్రభాతవార్త*

రైతులకు మద్దతు ధర కల్పించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించే రైతులు అరబెట్టిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించాలని మండల వ్యవసాయాధికారిణి సరిత అన్నారు. గురువారం అమె మాట్లాడుతూ మండల సమాఖ్య, మూడు పిఎసిఎస్ పరిధిలో ఏర్పాటు చేసిన 14 ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు ముమ్మరంగా జరుగుతున్నాయన్నారు. వ్యవసాయశాఖాధికారులు, రెవిన్యూ, ఐకెపి సిబ్బంది తరుచూ కేంద్రాలు సందర్శించి కొనుగోలులో ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తున్నట్లు తెలిపారు. కౌలు రైతులు ధాన్యం విక్రయిస్తే తమ వద్ద అవసరమైన ధృవపత్రాన్ని పొందిన అనంతరమే విక్రయించాలన్నారు. 17శాతం లోపు తేమ, తాలు లేకుండా నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి నిర్వాహకులకు సహకరించాలన్నారు. అమె వెంట ఎఇఒలు నాగరాజు, స్వాతి, క్రాంతిలున్నారు.

## ఎయిడ్స్‌కు మందులేదు..నివారణే మార్గం : డాక్టర్ శంకర్

*త్రిపురారం, డిసెంబర్ 1 ప్రభాతవార్త*

ఎయిడ్స్ వ్యాధికి మందు లేదని,నివారణే మార్గమని అందుకోసం ప్రతి ఒక్కరూ అవగాహన కూడిన అప్రమత్తతో వ్యవహరించాలని మండల వైద్యాధికారి డాక్టర్ అర్.శంకర్ అన్నారు. ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా గురువారం ప్రాథమిక అరోగ్యకేంద్రం సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విశ్రుంకల శుంగారానికి యువత దూరంగా ఉండాలని, ఎయిడ్స్ రోగులను అసమానతలతో చూడకుండా అభిమానాలతో చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ తావునాయక్,




సూపర్‌వైజర్ లక్ష్మీనారాయణ, అరుణకుమారి, వైద్య సిబ్బంది నూర్జన్, ధనలక్ష్మి, రాములమ్మ, నళినికాంత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలి

*త్రిపురారం, డిసెంబర్ 1 ప్రభాతవార్త*

విద్యార్థులు విద్యతో పాటు తమ అభిరుచులకు అనుగుణంగా ఉన్న అంశాలపై దృష్టిసారించి తమలో ఉన్న నైపుణ్యాన్ని వెలికితీసేందుకు ఇలాంటి ఎంతో దోహదపడుతాయని జిల్లా పరిషత్ చెన్నాయిపాలెం ప్రధానోపాధ్యాయులు ఎల్.వెంకన్ననాయక్ అన్నారు. జిల్లా జనవిజ్ఞానవేదిక అధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్‌టెస్ట్‌లో పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థులు డి.గణేష్, వై.వంశీలు చక్కటి ప్రతిభకనబర్చి ద్వితీయ బహుమతిగా నగదు, షీల్డ్, ప్రశంసాపత్రాలు



పొందినట్లు అయన తెలిపారు. విజేతలను అయనతో పాటు ఉపాధ్యాయ బృందం గోపి, సత్యనారాయణ, సైదయ్య, సైదులు, అంజమ్మ, ఎంఎన్‌స్వామి, దశరథనాయక్, శ్రీనివాస్, శ్రీదేవి, దుర్గామల్లేశ్వరిలు అభినందించారు.

## రాష్ట్ర సాధన కోసం క్రిష్టన్న త్యాగం వెలకట్టలేనిది

*హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 01:*

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తొలి అమరుడైన పోలీస్ క్రిష్ణన్న త్యాగం వెలకట్టలేనిదని ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు పిడిగం నాగయ్య అన్నారు. గురువారం హాలియాలోని అమరవీరుల స్థూపం వద్ద పుట్టకొక్కుల సత్తయ్య ముదిరాజ్(క్రిష్ణన్న) వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎంతో భవిష్యత్ ఉన్న విద్యార్థులు అత్మహత్య చేసుకోవద్దని, తన చావుతోనైనా తెలంగాణ రాష్ట్రం సిద్దించాలని అత్మర్పణం చేసుకున్న అమరుడు పోలీస్ క్రిష్ణన్న అని



కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు రాసిక హనుమయ్యముదిరాజ్, నాశనబోయిన వెంకటేశ్వర్లు, యలకాని వెంకటేశ్వర్లు, వర్ర వెంకట్‌రెడ్డి, ప్రసాద్‌నాయక్, లింగంపల్లి శ్రీనివాస్, తూటిపల్లి లక్ష్మీనారాయణ, లింగంపల్లి చినమారయ్య, మంగయ్య, శేఖర్, పుట్ట దుర్గారావు, పెరుమాళ్ల నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ డేపై అవగాహన కార్యక్రమం

*హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 01:*

హాలియా మున్సిపాలిటీలోని ఎమ్‌సీఎం డిగ్రీ, అల్ఫా జూనియర్ కళాశాలలో ఎయిడ్స్ డేని పురస్కరించుకొని ఎన్ఎస్ఎస్ యూనిట్ 1,2 భాగంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు హాలియా ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించి అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ మంజులత అధ్యక్షతన ఎయిడ్స్ వ్యాధిపై విద్యార్థులకు అవగాహనకల్పించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీవో గంపల సత్యనారాయణ, ఏ. కొండల్,




సీహెచ్ నర్సిరెడ్డి, శివ, రామయ్య, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యతతో కార్మికులు హక్కులు సాధించుకోవాలి: మల్లేష్

*మిర్యాలగూడ క్రైం, డిసెంబర్ 1 ప్రభాతవార్త*



అసంఘటిత రంగ కార్మికుల సమస్యల పరిష్కారం సిఐటియూతోనే సాధ్యమవుతుందని సంఘంరాష్ట్ర నాయకులు డబ్బీకార్ మల్లేష్ అన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సిఐటియు బిల్డింగ్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశంలో అయన మాట్లాడుతూ కొత్తగా చేరిన వారికి సభ్యత్వాలు వెల్ఫేర్‌బోర్డు కార్డులు అందజేశారు. ఐక్యతతో కార్మికులు హక్కులు సాధించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, శశిధర్‌రెడ్డి, రవినాయక్, బిఎంనాయుడు, రాజు, గోవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అర్థిక ఇబ్బందులతో యువకుడు అత్మహత్య

*మిర్యాలగూడ క్రైం, డిసెంబర్ 1 ప్రభాతవార్త*

అప్పుల బాధ, అర్థిక ఇబ్బందులతో యువకుడు అత్మహత్యకు పాల్పడిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. మిర్యాలగూడ రూరల్ అదనపు ఎస్ఐ ముత్యాల రాంమూర్తి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని అలగడప గ్రామానికి చెందిన నిమ్మల యాదయ్య(36) బుధవారం రాత్రి ఇంటి నుండి బయలుదేరి అవంతీపురం గ్రామ శివారులో పర్వతం లింగయ్య వ్యవసాయపొలంలో గుళికలు సేవించి అత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలున్నారు. భార్య సైదమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పేదలకు మెరుగైన వైద్యం అందిస్తా

### నవజీవన్ పాఠశాల పూర్వ విద్యార్థిని సమిన్‌ఖతున్

*మిర్యాలగూడ రూరల్, డిసెంబర్ 1 ప్రభాతవార్త*

మిర్యాలగూడ పట్టణంలోని నవజీవన్ హైస్కూల్ పూర్వ విద్యార్థిని షేక్ సమిన్‌ఖతున్ ఎంబిబిఎస్‌లో సీటు సాధించింది. 2013-2018లో అరు నుండి పదవ తరగతి వరకు నవజీవన్‌స్కూల్‌లో చదివిన సమిరిన్ మైనార్టీ గురుకులాల్లో ఇంటర్ చదివింది. లాంగ్‌టర్మ్ కోచింగ్ తీసుకొని



నీట్‌లో 3వేల ర్యాంక్ సాధించి హైద్రాబాద్‌లోని మహిళ మెడికల్ కళాశాలలో సీటు సాధించిన సమిన్‌ఖతున్ గురువారం పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపల్ నాగరాజు, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు. సీటు సాధించడంలో తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల ప్రోత్సాహం ఉందని, భవిష్యత్‌లో కార్డియాలిజిస్ట్‌గా పేదలకు మెరుగైన వైద్యం అందిస్తానన్నారు. అటో డ్రైవర్‌గా పనిచేస్తున్న విద్యార్థిని తండ్రి జహంగీర్‌పాషా తన కుమార్తె ఉన్నత విద్యకు ప్రోత్సాహిస్తానన్నారు.

## భక్తాంజనేయస్వాముల పాదయాత్ర

*మిర్యాలగూడ క్రైం, డిసెంబర్ 1 ప్రభాతవార్త*

సూర్యాపేట పట్టణంలోని భక్తాంజనేయ దేవస్థానం నుండి మద్దిమడుగు వరకు చేపట్టిన అంజనేయస్వామి మాలదారుల పాదయాత్ర గురువారం మిర్యాలగూడ పట్టణానికి చేరుకుంది. గురుస్వామి తలకోటి



శ్రీనివాస్‌నాయుడు అధ్వర్యంలో 11వ సారి చేపట్టిన పాదయాత్రకు హనుమాన్‌పేట అయ్యప్ప టిఫిన్‌సెంటర్ యాజమాని అంగోతు మోహన్‌నాయక్ స్వాగతం పలికి 30మంది మాలదారులకు అల్పాహారం చేశారు. గత నెల 30న ప్రారంభమైన పాదయాత్ర ఈనెల 5 వరకు మద్దిమడుగుకు చేరుకుంటుందన్నారు చిరంజీవి, హన్మంతు, అనిల్, నజీర్, గురుస్వాములు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక చట్టాలను కాలరాస్తున్న పాలకులకు బుద్ధి చెప్పాలి : తుమ్మల వీరారెడ్డి

*మాడ్గులపల్లి, డిసెంబర్ 1 ప్రభాతవార్త:*

కార్మికుల సమస్యలను విస్మరించి కార్మిక చట్టాలను కాలరాస్తున్న పాలకులకు బుద్ది చెప్పాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యాక్షులు తుమ్మల వీరారెడ్డి అన్నారు. మాడ్గులపల్లి మండలం ఇందుగుల గ్రామంలోని వివిఎస్ఆర్ గార్డెన్‌లో గురువారం నిర్వహించిన సిఐటియు మూడవ మండల మహాసభకు ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో టిఆర్ఎస్ పాలకులకు కార్మికుల చట్టాలను కాలరాస్తూ కార్మికుల పొట్ట కొడుతున్నారన్నారు. గతంలో ఉన్నటు వంటి కార్మిక హక్కులకు సంబంధించిన చట్టాలను రద్దు చేస్తూ నేడు కనీస వేతనాలు కల్పించలేనటు వంటి పరిస్థితులు ఉన్నాయన్నారు. గ్రామపంచాయతీ, మధ్యాహ్న భోజనం, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది, విఆర్ఏలతో పాటు ప్రభుత్వ కార్యాలయాలలో కాంట్రాక్టు పద్దతిన పనిచేస్తున్న కార్మికులకు పెరిగిన నిత్యావసర ధరల అనుగుణంగా వేతనాలు ఇవ్వని పరిస్థితి ఉండగా భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్నటువంటి కార్మికులకు భద్రత కల్పించలేని పరిస్థితి ఉందన్నారు. దేశవ్యాప్తంగా వివిధ రంగాలో పనిచేస్తున్న కార్మికులు కాంట్రాక్టు ఉద్యోగులు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి నిత్యావసర వస్తువుల ధరలు నియంత్రణ చేస్తూ కార్మికుల హక్కులను కాపాడాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యాక్షులు డబ్బికార్ మల్లేశం, సిఐటియు జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐటియు మాడ్గులపల్లి మండల నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. సిఐటియు మండల నూతన కన్వీనర్‌గా కమ్మంపాటి పరుశరాములును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.




## ప్లాస్టిక్ కవర్ల స్వాధీనం

*హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 01:*



హాలియా మున్సిపాలిటీ కమీషనర్ కందిమళ్ల వీరారెడ్డి ఆదేశానుసారం ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ రవికుమార్ గురువారం హాలియాలో ని దుకాణాల్లో రైడింగ్ చేసి ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకున్నారు. ఈసందర్భంగా షాపుల్లో రైడింగ్ నిర్వహిస్తూ కవర్లను జప్తు చేసి ప్లాస్టిక్ వాడకూడదని షాపుల యజమానులకు హెచ్చరిస్తూ జరిమానాలను విధించి 4,600 రూపాయలను వసూలు చేసినట్లు పేర్కొన్నారు. రైడింగ్‌లో కార్యాలయ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## నర్సింహాయ్య సేవలు చిరస్మరనీయం

*హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 01:*



బడుగు, బలహీన వర్గాల వారికి, నియోజకవర్గ ప్రజలకు నర్సింహయ్య చేసిన సేవలు చిరస్మరనీయమని మున్సిపాల్ చైర్పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య , మాజీ డీసీసీబీ చైర్మన్ యడవల్లి విజయేందర్‌రెడ్డి అన్నారు. గురువారం హాలియా టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నర్సింహయ్య రెండవ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి వారు అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో యడవల్లి మహేందర్‌రెడ్డి, నల్లగొండ సుధాకర్, చెరుపల్లి ముత్యాలు, చల్లా మట్టారెడ్డి, నల్లబోతు వెంకటయ్య, డేవిడ్ రాజు, ఎల్లయ్య, ఎన్నమల్ల సత్యం, సురభి రాంబాబు, పోషం శ్రీనివాస్‌గౌడ్, ప్రసాద్, సైదాచారి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ విద్యావిధానంపై చర్చ జరగాలి - ఎస్‌టిఎఫ్ఐ

*గరిడేపల్లి,డిసెంబర్ 1 ప్రభాతవార్త*

జాతీయ విద్యా విధానం అమలుచేయటానికి ముందు సమగ్రంగా చర్చించాలని అందుకు ఉపాధ్యాయ వర్గాలన్నీ కలిసి ముందుకు వెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎస్‌టిఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.అనిల్‌కుమార్ తెలిపారు. గరిడేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడ రేషన్ ప్రచారజాత కార్యక్రమంలో భాగంగా ఆయన పాల్గొని మాట్లాడారు. ఏజాతీయ విద్యావిధానమైన పురోగామి దిశగా ఉండాలన్నారు.నూతన జాతీయ విద్యావిధానం మాత్రం దానికి భిన్నంగా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. గతంలో ఉన్న విద్యా విధానాలను సమీక్షించకుండానే మనకు ఎలాంటి విద్యా విధానం అవసరం అనేది చర్చించకుండ నూతన జాతీయ విద్యావిధానం 2020 తీసుకురావడం సరైందికాదన్నారు. ఇలాంటి విద్యా విధానాన్ని వెంటనే రద్దు చేయాలన్నా రు. నూతన పెన్షన్ పథకాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరణ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈసమస్యల పరిష్కారంకోసం ఎస్‌టిఎఫ్ఐ పి లుపు మేరకు తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపధ్యాయ ఫెడరేషన్ ప్రచారజాత కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి రణబోతు ర వీందర్, జిల్లా అధ్యక్షులు సోమయ్య, కోశాధికారి వెంకటయ్య, ఉపాధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, సాంబయ్య, బసవ కోటేశ్వరరావు, శ్రీను, అక్కయ్యబాబు, ఖాజా, పాఠ శాల ప్రధానోపాధ్యాయులు రవీందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు జానకిరాములు, రాజమహేందర్, సాయిలు, భాగ్యలక్ష్మి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా కబడ్డీ సబ్ జూనియర్ జట్ల ఎంపిక

*హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 01 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో డిసెంబర్ 16, 17, 18, 19వ తేదీలలో మంచిరా ్యలలో జరుగనున్న 32వ రా ష్ట్ర స్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు సూర్యాపేట జిల్లా బాల బాలికల జట్ల ఎంపిక నిర్వహించడం జరుగుతుంది. గురువారం జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు బెల్లంకొండ రామచందర్‌గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ 4న సూర్యాపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపిక ఉంటుందని, ఎంపికకు హాజరయ్యే క్రీడాకారులు పుట్టిన తేదీ డిసెంబర్ 31, 2006న లేదా ఆ తరువాత కలిగిన బాల బాలికలు అర్హులని, బరువు 55 కేజీలకు మించకూడదని, అదేవిధంగా తమ ఆధార్‌కార్డు, బోనఫైడ్ లేదా స్టడీ కండక్ట్ సర్టిఫికెట్, నాలుగు పాస్‌ఫొటోలు తమ వెంట తీసుకురావాలన్నారు. ఎటువంటి రిజిస్ట్రేషన్ ఫీజు ఉండదని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్, జిల్లా కబడ్డీ అసోసియషన్ ప్రధాన కార్యదర్శి నామా నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల బంధువు నర్సింహయ్య

*మాడ్గులపల్లి, డిసెంబర్ 1 ప్రభాతవార్త:*



జీవితకాలంలో పేదల సమస్యల పరిష్కారం కోసం పరితపించిన బడుగు బలహీన వర్గాల బంధువు దివంగత నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల నర్సింహయ్యయాదవ్ అని తెలంగాణ రాష్ట్ర సమితి మాడ్గులపల్లి మండల సీనియర్ నాయకులు పగిళ్ల సైదులు, కాకునూరి వెంకన్నగౌడ్‌లు అన్నారు. గురువారం నోముల నర్సింహయ్య ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ మండల మహిళ విభాగం అధ్యక్షురాలు మారెపల్లి లక్ష్మిరెడ్డి, చింతరెడ్డి యాదగిరిరెడ్డి, ఏడుకొండల్ తదితరులు పాల్గొన్నారు.

## చరిత్ర నిర్మాణంలో విద్యార్థులు భాగస్వాములు కావాలి

*హుజూర్‌నగర్ డిసెంబర్ 01 ప్రభాతవార్త*

గ్రామాల చరిత్ర, అభివృద్ధి, కళలు, సంస్కృతుల గురించి పరిశోధించి మరుగున పడిన చరిత్రను వెలికి తీయడంలో విద్యార్థులు భాగసా ్వములు కావాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు ఎం.భీమార్జున్‌రెడ్డి అన్నారు. కమిషనర్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యు కేషన్, తెలంగాణ సాహిత్య అకాడమి వారి సంయుక్త ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా డిగ్రీ తృతీయ సంవత్సరం విద్యార్థుల ద్వారా నిర్వహిస్తున్న 'మన ఊరు- మన చరిత్ర' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం వలన వారికి గ్రామ చరిత్రలపై పూర్తి అవగాహన ఏర్పడుతుందన్నారు. అదేవిధంగా జిల్లా సమన్వయకర్త, కోదాడ డిగ్రీ కళాశాల అధ్యాపకురాలు డా.నిర్మలకుమారి మాట్లాడుతూ విద్యా ర్థుల భాగసా ్వమ్య ంతో ఎంతటి క్లిష్టమైన పని అయినా సులభంగా పూర్తి చేయవచ్చ న్నారు. తమ గ్రామాలకు అవసరమైన మౌలిక సదుపాయాల గురించి విద్యా ర్థులకు అవగాహన కలుగుతుందని, దాంతో వారు ఆ రూపంగా కృషి చేసి భవిష్యత్‌లో తమ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుకుంటారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా.అప్పా రావు, అధ్యా పక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యా ర్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఎయిడ్స్‌పై ర్యాలీ


*తిరుమలగిరి డిసెంబర్ 01 ప్రభాతవార్త*

ప్రపంచ ఎయిడ్స్ నివారణ కార ్యక్రమం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర ్యంలో గురువారం మున్సిపాల్టీ కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ రా ్యలీని ఉద్దేశించి డా.ప్రశాంత్‌బాబు మాట్లాడుతూ లైంగిక సంపర్క రక్తమార్పిడి వలన ఎయిడ్స్ వ్యాధి ఇతరుల నుండి వస్తుందని తెలిపారు. ఎయిడ్స్ నివారణ కోసం ముందస్తు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ కార ్యక్రమంలో సిహెచ్‌వో బిచ్చు నా యక్,సూపర్‌వైజర్ రామచంద్రు, నర్సింహారెడ్డి, రమాదేవి, ధనమ్మ, సంధ్యారాణి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొనా ్నరు.

## అభివృద్ధికి ఆమడదూరంలో తిరుమలగిరి

*తిరుమలగిరి డిసెంబర్ 01 ప్రభాతవార్త*

తిరుమలగిరి మండలం అభివృద్ధికి ఆమడదూరంలో ఉందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎల్లో ్రజు నరేష్ ఆరోపించారు. తెలంగాణ రా ష్ట్రం ఏర్పడిన తర్వాత మండలంతోపాటు గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అనుకున్నా కానీ ప్రస్తుత పరిస్థితిలో దీనంగా ఉన్నాయన్నారు. కాం గ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులు తప్ప టిఆర్ఎస్ పార్టీ చేసింది ఏమీ లేదని ఆయన ఎద్దేవా చేశారు. మండలాన్ని దళిత బంధు పైలట్ ప్రాజెక్ట్ కింద ప్రకటించి ఇప్పటి వరకు అందరికీ అందివ్వలేని స్థితిలో ఉన్నారని, అదే కాకుండా టిఆర్ఎస్ పార్టీలో చేరితేనే దళిత బంధు వస్తుందని బలవంతంగా పార్టీలో చేర్చుకుంటున్నారని ఆయన అన్నారు. త్వరలోనే కాం గ్రెస్ పార్టీకి భారీగా వల సలు తప్పవని, రానున్న రోజుల్లో కాం గ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తు ందన్నారు. ఇప్పటికైనా అధికార పార్టీ నాయకులు అభివృద్ధిపై దృష్టి పెట్టి మండలాన్ని, మున్సిపాల్టీని అభివృద్ధి పథంలో నడిపించాలనా ్నరు.



## విద్య ప్రైవేటీకరణకు కుట్ర

### టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు సోమయ్య

*నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 01 ప్రభాతవార్త*

దేశంలో ప్రైవేట్ సంస్థలకు విద్యారంగాన్ని అప్పగించే కుట్ర జరుగుతుందని టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎన్.సోమయ్య ఆరోపించారు. గురువారం నూతన జాతీయ విద్యావిధానం 2020ని రద్దు చేయాలని, నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయఫెడరేషన్ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు నిర్వహిస్తున్న కళాజాత నేరేడుచర్లకు చేరిన సందర్భంగా మాట్లాడుతూ నూతన జాతీయ విద్యావిధానం 2020 రాజ్యాంగ లక్ష్యాలైన సమాఖ్య స్ఫూర్తికి, లౌకిక విధానానికి తూట్లు పొడుస్తుందని, ఉమ్మడి జాబితాలో ఉన్న విద్యపై కేంద్రం ఏకపక్షంగా పెత్తనం చేస్తుందని విమర్శించారు. 2004 నుండి దేశంలో అమలు చేస్తున్న నూతన పెన్షన్ విధానం ఉద్యోగులకు, వారి కుటుంబాలకు శాపంగా మారిందని, మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు ఏ విధమైన లబ్ది కలగడం లేదని వెంటనే సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాతపెన్షన్ విధానాన్ని



పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.అనిల్‌కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, జిల్లా కోశాధికారి వెంకటయ్య, జిల్లా కార్యదర్శి రవీందర్‌రెడ్డి, జిల్లా ఆడిట్ కమిటి కన్వీనర్ సాంబయ్య, నేరేడుచర్ల మండల అధ్యక్షుడు వై.కృష్ణయ్య, గరిడేపల్లి మండల ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు నర్సకుమారి, మాధవి, అన్నపూర్ణ, స్రవంతి, నర్సింహారావు, రషీద్‌ఖాన్, వెంకటేశ్వరరావు, కృష్ణప్రసాద్, రమేష్, ఎల్.వి.శేఖర్, అక్కయ్యబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మన ఊరు మన చరిత్రపై అవగాహన సదస్సు

*దేవరకొండ, డిసెంబర్ 1, ప్రభాతవార్త:*

మునగాల కొండలరావు(ఎం కె ఆర్) ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం మన ఊరు మన చరిత్రపై కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్. రామరాజు ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు, ఈ సందర్భంగా జిల్లా కోఆర్డినేటర్ డా. కృష్ణ కౌండిన్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు, కమిషనర్ ఆఫ్ కాలేజీయేట్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు రాష్ట్ర స్థాయిలో గ్రామానికి సంబంధించిన చరిత్రను వెలికి తీయుటకు బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టారని, అందులో భాగంగా ప్రతి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు తమ గ్రామ చరిత్రను వివిధ అంశాలు అయిన తమ గ్రామానికి సంబంధించిన రాజకీయ ఆర్థిక సామాజిక సంస్కృతిక అంశాలకు సంబంధించిన అంశాలు పరిశోధన చేసి తమ గ్రామ చరిత్రను వెలుగులోకి తీసుకురావాలన్నారు, గ్రామాల మీద అనేకమంది



పరిశోధన చేసి పిహెచ్ డి డిగ్రీలు పొందారని తెలిపారు, ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా కవి వనం చంద్రమౌళి పాల్గొన్నారు, అనంతరం ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకొని మానవహారం ర్యాలీని నిర్వహించారు, ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శారదా దేవి, ఎం. అలివేలు, గేయ కవి వాలు గొండ సత్యనారాయణ, సయ్యద్ యున్యూస్ సరహాన్, కళాశాల కోఆర్డినేటర్ కె. రేణుక, కోటయ్య, ప్రభాకర్, లింగమయ్య, కర్ణాకర్ , తదితర అధ్యాపక బృందంతోపాటు ,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు,

## హెల్త్ క్యాంప్ ను ప్రారంభించిన డిపో మేనేజర్

*దేవరకొండ, డిసెంబర్ 1, ప్రభాతవార్త:*

గ్రాండ్ హెల్త్ చాలెంజ్ కార్యక్రమంలో భాగంగా గురువారం దేవరకొండ బస్సు డిపో నందు హెల్త్ క్యాంప్ ను డిపో మేనేజర్ రాజీవ్ ప్రేమ్ కుమార్ ప్రారంభించారు, ఈ సందర్భంగా ముందుగా డిపో మేనేజర్ వైద్య పరీక్షలు చేసుకున్నారు, అనంతరం మేనేజర్ మాట్లాడుతూ ఆర్టీసీలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలనే ఉద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా అన్ని బస్సు డిపోలో ఉచితంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు, ఉద్యోగులందరికీ 17 రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తామని తద్వారా వారిలో వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవగాహన



కల్పిస్తామన్నారు, నేటి నుండి 6వ తేదీ వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో గ్యారేజ్ ఇన్చార్జి మిస్బావుద్దీన్, హెల్పర్ మెంబర్ రామకోటి, పాండురంగాచారి, సిఆర్సి నారాయణ, సేఫ్టీ వార్డెన్ జావేద్ ఖాన్, ఉద్యోగులు పాల్గొన్నారు,

## ఆధునిక పద్ధతి సాగుతో అధిక దిగుబడులు

### మండల వ్యవసాయ అధికారి మురళి

నూతనకల్, డిసెంబర్ 1, ప్రభాతవార్త: రైతులు సాంప్రదాయ పద్ధతులను మానుకొని ఆధునిక పద్ధతుల ద్వారా వ్యవసాయం చేస్తే అధిక దిగుబడులను పొందవచ్చు అని మండల వ్యవసాయ అధికారి మురళి అన్నారు. గురువారం మండల కేంద్రంలో మారగాని నారాయణ వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించి డ్రం సీడ్ ద్వారా విత్తనం నాటే విధానం పట్ల అవగాహన కల్పించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ వరి నాటు వేసే కూలీల రేట్లు అధికంగా ఉండడంతో నాటుకు బదులు డ్రం సీడు ద్వారా విత్తనాలు నాటితే ఎకరాకు సుమారు 4500 రూపాయలు మిగులుతాయని



అన్నారు. అదేవిధంగా ఈ సాగు ద్వారా తెగుళ్ల తక్కువగా వస్తాయని. ఈ పద్ధతి ద్వారా అధిక దిగుబడి కూడా పొందవచ్చు అని తెలిపారు. ఈ సీజన్లో మండలంలో ఇప్పటికే సుమారు 150 ఎకరాల వరి డ్రం సీడ్ పద్ధతిలో సాగు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రావణి రైతులు బానోత్ నరేష్ వెంకన్న తదితరులు ఉన్నారు

## తడి, పొడి చెత్తలను వేరు చేసి ఇవ్వాలి

### ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలి కక్కిరేణి శ్రీనివాస్ కౌన్సిలర్

*సూర్యాపేట, డిసెంబర్ 1, ప్రభాతవార్త:*

ప్రజలు మున్సిపల్ సిబ్బందికి తమ ఇంటిలోని చెత్తను తడి పొడి చెత్తగా వేరు చేసి ఇవ్వాలని 44 వార్డు కౌన్సిలర్ కాంగ్రెస్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ తెలిపారు. గురువారం 44 వార్డులో వార్డు ప్రజలకు తడి పొడి చెత్త, ప్లాస్టిక్ వినియోగం తగ్గించటం మొదలగు అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తడి పొడి చెత్త లను వేరు చేసి ఇవ్వటం వల్ల వర్మీ కంపోస్టు తయారీకి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అంతేకాకుండా పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్ వాడకాలను తగ్గించి, ప్రతి ఒక్కరు తమ అవసరాలకు చేతి సంచులను ఉపయోగించాలన్నారు. ఇంటిలోని వ్యర్థపదార్థాలను మునిసిపల్ కాలువలో పడ వేయకుండా మీ ఇంటికి వచ్చిన మున్సిపల్ సిబ్బందికి అందించాలన్నారు. వార్డు పరిశుభ్రతకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ సారగండ్ల శ్రీను, ఆర్ పి లు పద్మ లక్ష్మి వార్డు ప్రజలు పాల్గొన్నారు.



## శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి ఆలయానికి రూ.6 లక్షల విరాళం

*నేరేడుచర్లరూరల్ డిసెంబర్ 01 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మండలంలోని దిర్శించర్ల గ్రామంలో ఉన్న శ్రీగోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామి వారి దేవాలయ అభివృద్ధికి రూ.6 లక్షల విరాళాన్ని తంగెళ్లపల్లి విద్యాసాగర్ అందజేశారు. నేరేడుచర్ల పట్టణానికి చెందిన స్వర్గీయ తంగెళ్లపల్లి వెంకట సత్యనారాయణ కుమారులు ఆచార్య ఫౌండేషన్ స్థాపకులు అయిన హైద్రాబాద్ నివాసి విద్యాసాగర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరమహంస అయిన వీరబ్రహ్మేంద్రస్వామి దైవం అని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షుడు మదూరి బ్రహ్మయ్య, గౌరవ అధ్యక్షులు తునికిపాటి మల్లాచారి, సలహాదారు తుపాకుల లింగాచారి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసాచారి తదితరులు పాల్గొని దాతను అభినందించారు.

## ఘనంగా కృష్ణయ్య వర్ధంతి

*నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 01 ప్రభాతవార్త*



మలి దశ తెలంగాణ తొలి అమరుడు, పోలీస్ కృష్ణయ్య 13వ వర్ధంతిని నేరేడుచర్లలో ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి లింగనబోయిన రామకృష్ణ, మండల అధ్యక్షుడు పి.శ్రీకాంత్, గ్రంథాలయ అభివృద్ధి కమిటి చైర్మన్ గుర్రం మార్కండేయ, మాజీ సర్పంచ్ ఆకారపు వెంకటేశ్వర్లు, టిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి పెద సైదులు, నాయకులు ఇంజమూరి రాములు, తాళ్లూరి రమేష్, మహేష్, పూర్ణచారి తదితరులు పాల్గొన్నారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి

## టై, బెల్ట్‌లు అందించిన హిందీ ఉపాధ్యాయుడు

*తిరుమలగిరి డిసెంబర్ 01 ప్రభాతవార్త*



తిరుమలగిరి మున్సిపాల్టీలోని ఎంపి యుపిఎస్ మాలీపురం పాఠశాలలో 50 మంది విద్యార్థులకు హిందీ టీచర్‌జి.ఆనంద్ భాస్కర్ తన సొంత ఖర్చులతో సుమారు రూ.3 వేల విలువ గల టై, బెల్ట్, బ్యాడ్జిలను మండల ఎం ఈవో ఐ.శాంతయ్య చేతుల మీదుగా అందజేశారు. గురువారం ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ హిందీ టీచర్ ఆనంద్ భాస్కర్ మాట్లాడుతూ విద్యార్థుల అభివృద్ధి కోసం సొంత ఖర్చులతో టై, బెల్ట్, బ్యాడ్జిలను అందజేసి తన సేవాభావాన్ని తెలిపారని చెప్పారు. పాఠశాల విద్యార్థులు హిందీ భాషలో పాడిన దేశ భక్తి గీతాన్ని చక్కగా ఆలపించినందుకు వారిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు నంద భాస్కర్, భాస్కర్‌రావు, శక్రు, ఆంజనేయులు, నరేష్, అజయ్, విజయ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదులపై దాడులను అరికట్టాలి

### బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గోండ్రాల అశోక్

*సూర్యాపేట, డిసెంబర్ 1, ప్రభాతవార్త:*

న్యాయవాదులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని సూర్యాపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గోండ్రాల అశోక్ అన్నారు. హైదరాబాదు సిటి సివిల్ కోర్టు వద్ద సయ్యద్ యాకుబ్ జహిర్ అనే న్యాయవాదిపై కొందరు దాడి చేయడాన్ని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాద సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు సూర్యాపేట బార్ అసోషియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు కోర్టు విధులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా న్యాయవాద సంఘం నాయకులు మాట్లాడుతూ న్యాయవాది సయ్యద్ యాకుబ్ జహిర్ పై దాడికి పాల్పడిన వారని పట్టుకుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. న్యాయవాద పరిరక్షణ చట్టం బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. చట్టం అమలుకోసం రాష్ట్ర



వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బార్ అసోషియేషన్ ప్రెసిడెంట్ గోండ్రాల అశోక్, సెక్రటరీ సోమేశ్వర్, వైస్ ప్రెసిడెంట్ మారపాక వెంకన్న, న్యాయవాదులు బిఎస్ ఎన్ పిళ్లై, తల్లమల్ల హస్సేన్, ధర్మార్జున్, సవిందర్ కుమార్, మోదుగు వెంకట రెడ్డి, వెంకటరత్నం, ఉషారాణి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## నోముల నరసింహ్మయ్య సేవలు చిరస్మరణీయం

### పిడిగం నాగయ్య ముదిరాజ్

*తిరుమలగిరి సాగర్, డిసెంబరు 01, ప్రభాతవార్త:*

దివంగత ఎమ్మెల్యే నోముల నర్సింహ్మయ్య బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి, పేద ప్రజలకు చేసిన సేవలు చిరస్మరణీయమని టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిడిగం నాగయ్య ముదిరాజ్ అన్నారు. గురువారం తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలో నర్సింహ్మయ్య ద్వితీయ వర్ధంతి సందర్భంగా అయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అయన మాట్లాడుతూ నాగార్జునసాగర్ నియోజకవర్గ అభివృద్ధి సారధి, బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి కోసం అహర్నిషలు పోరాటం చేసిన గొప్ప వ్యక్తి అని అయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పీఎస్ సీఎస్ వైస్ చైర్మన్ గజ్జల శ్రీనివాసరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు శాగం



అంజిరెడ్డి, దేవస్థానం చైర్మన్ నాగెండ్ల వెంకట్‌రెడ్డి, చవ్వా నాసర్‌రెడ్డి, సీనియర్ నాయకులు శాగం రామాంజిరెడ్డి, నాగెండ్ల కృష్ణారెడ్డి, శాగం కోటిరెడ్డి, ఇరిగి ఓపి, చింతకాయల సీతారాములు, నాగెండ్ల శివారెడ్డి, వల్లపు యల్లయ్య, దండెం శ్రీను, కటికర్ల ఎల్లయ్య, షేక్ ఖాసీం, కొండల్, సేవానాయక్, మహేశ్వరం రవి, సైదులు తదితరులు ఉన్నారు.

## మహాపడిపూజకు స్వాములు అధిక సంఖ్యలో హాజరు కావాలి

*తిరుమలగిరి సాగర్, డిసెంబరు 01, ప్రభాతవార్త:*

తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలో నేడు జరిగే మహాపడి పూజ కార్యక్రమానికి స్వాములు అధిక సంఖ్యలో హాజరు కావాలని సర్పంచ్ శ్రవణ్‌కుమార్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ 36 కలశాలతో తాంత్రిక మత్రోచ్చరణలతో మాన్య శ్రీసత్యనారాయణగురుస్వామి తాంత్రిక పూజలు నిర్వహించనున్నారు. అంగరంగ వైభవంగా స్వామి వారి ఊరేగింపు అనంతరం స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల ప్రాంగణంలో సాయంత్రం 6 గంటలకు గజ్జెల శ్రీనుస్వామి భజన అట పాటతో అందరిని అల్లరించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని అయ్యప్ప, శివ, అంజనేయ, సుబ్రహ్మణ్యం, దీక్ష భక్తులు సాధారణ



స్థానికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గురుస్వామి నాగేశ్వర్‌రావు, సైదులు, భాస్కర్, అయ్యప్ప, శివ, సుబ్రహ్మణ్యం స్వాములు తదితరులు ఉన్నారు.

## అయ్యప్ప ఆలయంలో నిత్యఅన్నదానం

*నకిరేకల్, డిసెంబర్ 1 ప్రభాతవార్త*

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద చెరువు పక్కన పన్నాల గూడెంలో శ్రీశ్రీశ్రీ హరిహరపుత్ర అయ్యప్పస్వామి దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా గురువారం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అయ్యప్ప స్వాములకు, శివ స్వాములకు సాయి స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో అయ్యప్ప దేవాలయం చైర్మన్ రఘునందన్‌రెడ్డి స్వామి, ఆరాల వెంకటేశ్వర్లుస్వామి, నారి రామచంద్రస్వామి, విశాఖ స్వామి, శేషరాజుపల్లి వీరస్వామి, గిరి స్వామి, దయాకర్ స్వామి, టిఆర్ఎస్ నాయకులు మురారి శెట్టి కృష్ణమూర్తి రాచకొండ



జానయ్య, సదానందం, కొండ జానయ్య, సైదిరెడ్డి, సదానందం, రాచకొండ వెంకన్న పాల్గొన్నారు.

## పోలీస్ కిష్టయ్యకు ఘననివాళులు

*డిండి, డిసెంబర్ 1 ప్రభాతవార్త*

డిండి మండలకేంద్రంలోని ఎలిమినేటి పెద్దయ్య భవన్ నందు పోలీస్ కిష్టయ్య 13వ వర్ధంతి వేడుకలను మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గిరమోని శ్రీను ఆధ్వర్యంలో పోలీస్ కిష్టయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో తొలి అమరుడు పోలీసు కిష్టయ్య ముదిరాజ్ మలిదశ ఉద్యమ తొలి అమరుడుగా పేరుగాంచి ప్రత్యేక ఉద్యమాన్ని ఉధృతం కావడానికి కారకులయ్యారని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచి నూకం వెంకటేష్‌ముదిరాజ్, ముదిరాజ్ మండల యువజన అధ్యక్షులు కటికర్ల కరుణాకర్ ముదిరాజ్, కటికర్ల లింగమయ్య ముదిరాజ్, కటికర్ల రామ లక్ష్మయ్య ముదిరాజ్, తవిటి సుధాకర్ ముదిరాజ్, పోలం శ్రీను ముదిరాజ్, పోలం లక్ష్మణ్ ముదిరాజ్, పోలం ఈశ్వరయ్య ముదిరాజ్, గుడి రాములు ముదిరాజ్, బల్మూరి సాయిబాబా ముదిరాజ్, బల్మూరి లక్ష్మయ్య ముదిరాజ్, బలుముల ప్రేమ్‌కుమార్‌ముదిరాజ్, బతిక పర్వతాలు ముదిరాజ్, గాజుల ఆంజనేయులు ముదిరాజ్, నూకం సైదులు ముదిరాజ్, నూకం లాలు ముదిరాజ్, తవిటి మల్లయ్యముదిరాజ్, పోలం రవి ముదిరాజ్ పాల్గొన్నారు.



## నేడు పలు కేసుల్లో పట్టుబడ్డ వాహనాల వేలం పాట

*దేవరకొండ, డిసెంబర్ 1, ప్రభాతవార్త:*

వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలను ఉదయం 8 గంటలకు దేవరకొండ ఎక్సైజ్ కార్యాలయం వద్ద వేలంపాట నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ శాఖ సిఐ వెంకటేష్ గురువారం ఒక ప్రకటన ద్వారా వెల్లడించారు, నల్లగొండ జిల్లా ప్రోహిబిషన్ ఖీ ఎక్సైజ్ సూపరిండెంట్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు, ఆసక్తి గల అభ్యర్థులు వేలంపాటలో పాల్గొనడానికి ముందుగా టూ వీలర్‌కు 10,000 త్రీ , ఫోర్ వీలర్ కు 30,000 డిపాజిట్ చెల్లించి పేరు నమోదు చేసుకోవాలన్నారు, ఒకవేళ వాహనాన్ని తీసుకోనట్లయితే చెల్లించిన రుసుము తిరిగి అందజేస్తామన్నారు,

## పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ వర్ధంతి

*అర్వపల్లి, డిసెంబర్ 1, ప్రభాతవార్త:*



మలిదశ తెలంగాణ అమరుడు పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ 13వ వర్ధంతి గురువారం ముదిరాజ్ సంఘం అధ్యక్షులు చింతల సైదులు, ప్రధాన కార్యదర్శి సాయిని మధు ఆధ్వర్యంలో గురువారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసిఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బైరబోయిన రామలింగయ్య కనుకు శ్రీను, బైరబోయిన మహారాజు బైరబోయిన పెద్దలు మామిడి రవి, అలువాల వెంకటస్వామి, కుంభం మధుసూదన్, కనుకు రమేష్, కుంభం సతీష్ అంకిరెడ్డి శ్రీను, కుంభ వెంకన్న, కోమారి బిక్షం, కట్టెల సైదులు మామిడి రాజు, బైరబోయిన సైదులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఈకేవైసీను తప్పక చేయించుకోవాలి

*జిల్లా వ్యవసాయ అధికారి రామారావు నాయక్*



ఆత్మకూర్ (ఎస్ ), డిసెంబర్ 1, ప్రభాతవార్త: రైతులు తప్పనిసరిగా ఈ కేవైసీని చేయించుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి రామారావు నాయక్ అన్నారు . గురువారం మండల పరిధిలోని ,నసీంపేట, తుమ్మలపెన్ పహాడ్ గ్రామాలలో రైతులకు ఈ కేవైసీ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. పట్ట దారు పాస్ పుస్తకం వచ్చి వుండి పీఎం కిసాన్ డబ్బులు పడుతున్న వారందరు తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవలసిందిగా రైతులకు సూచించారు. కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా కూడా ఈ కేవైసీ చేసుకోవచ్చు అని తెలియజేశారు. అనంతరం రామోజీ తండా గ్రామం లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. రైతులందరూ దాన్యాన్ని 17 శాతం తేమ ఉండేవిధంగా ఆరబెట్టి మద్దతు ధర పొందవలసిందిగా సూచించడం జరిగింది.

## ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ ర్యాలీని ప్రారంభించిన మున్సిపల్ చైర్పర్సన్

*సూర్యాపేట, డిసెంబర్ 1, ప్రభాతవార్త:*

పట్టణంలోని గురువారం కొత్త బస్‌స్టాండ్ వద్ద డిఎంహెచ్ఓ ఏర్పాటు చేసిన ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ నివారణ ర్యాలీ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రివర్యులు శ్రీ గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ఆదేశానుసారం హాజరై ర్యాలీని ప్రారంభించి ర్యాలీలో పాల్గొన్న సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీపతి పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్. ఈ సందర్భంగా ఎయిడ్స్ నివారణకై సూర్యాపేట పట్టణ ప్రజలందరూ తమ కర్తవ్యాన్ని నిర్వహించాలని వారి యొక్క బాధ్యతను వారు గుర్తుంచుకొని మీయొక్క ఆరోగ్యాన్ని కాపాడుకునే విధంగా ముందుకు వెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ ఆఫీసర్ కోటాచలం, డిఎంహెచ్ఓ ఆఫీస్ సిబ్బంది, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు పూర్తి చేయమంటే అక్రమ అరెస్టులా

## పాదయాత్రను అడ్డుకున్న పోలీసులు

*సూర్యాపేట, డిసెంబర్ 1, ప్రభాతవార్త:*

గత తొమ్మిది సంవత్సరాల నుండి జిల్లా కేంద్రమైన సూర్యాపేటలో అభివృద్ధి పనుల్లో జరుగుతున్న ఆలస్యాన్ని ప్రశ్నిస్తూ ,అభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంథా ఆధ్వర్యంలో ఈరోజు ఎస్వి కాలేజి నుండి ఈనాడు ఆఫీసు వరకు శాంతియుతంగా పాదయాత్ర చేస్తుంటే పోలీసులు అడ్డుకొని అరెస్ట్ చేయడం అక్రమమని పార్టీ జిల్లా కన్వీనర్ కొత్తపల్లి శివకుమార్ అన్నారు. ఈ సందర్భంగా కొత్తపల్లి శివకుమార్ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా కేంద్రంలో అభివృద్ధి పనులను ప్రారంభించి గత 8 , 9 సంవత్సరాల నుండి పూర్తి చేయకుండా ఆలస్యం చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఈనాడు ఆఫీసు నుండి ఎస్వి డిగ్రీ కాలేజ్ వరకు రోడ్డు వెడల్పు కార్యక్రమం, పొట్టి శ్రీరాములు సెంటర్ నుండి ఖమ్మం రోడ్డు, జిల్లా కలెక్టరేట్, ఎస్పీ ఆఫీస్, ప్రభుత్వ హాస్పిటల్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ,ట్యాంక్ బండ్ మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ తదితర అభివృద్ధి పనులు ఈరోజు వరకు పూర్తి చేయకుండా ఆలస్యం చేస్తూ, ప్రజలకు తీరని ఇబ్బందులు కలగజేస్తున్నందువల్ల అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అన్నారు.అదేవిధంగా మంత్రిగారు కల్పించుకొని అభివృద్ధికి ఆలస్యం అవుతున్న కారణాలను విశ్లేషించి ,సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకొని,యుద్ధ ప్రాతిపదికన ప్రజల అవసరాలు తీర్చాలని మేము కోరుతుంటే పోలీసులు అడ్డుకొని అక్రమంగా




అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర వహించిన వ్యక్తులను , మాలాంటి ఉద్యమకారులను అరెస్టు చేయడం అనివార్యమైంది అన్నారు. ముఖ్యంగా సూర్యాపేట జిల్లాలో మేము అవినీతిపై, ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తుంటే మమ్మల్ని అనేకమార్లు అక్రమ అరెస్టు చేయడం హేయమైన చర్యని, ఈ చర్యని ప్రజాస్వామికవాదులు, ప్రజలు ఖండించి మాకు మద్దతు తెలపాలని కోరారు .అరెస్ట్ అయిన వారిలో పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, అధ్యక్షురాలు చంద్రకళ, పిడియస్యూ అధ్యక్ష కార్యదర్శులు ఎర్ర అఖిల్ కుమార్,పుల్లురి సింహాద్రి ,ఐఎఫ్టియూ జిల్లా కన్వీనర్ రామోజీ, జయమ్మ,వీరబాబు, పరుశురాము, లక్ష్మి ,గోపి సంతోషిమాత,సురేష్ తదితరులు ఉన్నారు.

# శిలాఫలకాలకే పరిమితమైతున్న అభివృద్ధి పనులు

**ఏళ్ళ తరుబడి కొనసాగుతున్న అభివృద్ధి పనులు**

**అవినీతిలో కురుకుపోయిన కేసీఆర్ కుటుంబం**

**ఇచ్చిన హామీలను విస్మరించిన మంత్రి జగదీశ్ రెడ్డి**

*సూర్యాపేట, డిసెంబర్ 1, ప్రభాతవార్త:*

జిల్లాలో ప్రతిపక్ష కౌన్సిలర్ల వార్డులలో వివక్షత కనబడుతుందని నిధులు కూడా కేటాయించడం లేదని టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని 18 మరియు 6 వార్డుల లో కాంగ్రెస్ పార్టీ వార్డు వార్డుకు పాదయాత్ర కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు తెలంగాణ ప్రజలు ఎన్నో ఆశలతో సంఘటితమై తెలంగాణ రాష్ట్రానికి కొట్లాడి సాధించుకుంటే టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ప్రజల ఆకాంక్షలను నీరుగార్చిందన్నారు రాష్ట్రంలో నీళ్ల నిరుద్యోగులు నోటిఫికేషన్ రాక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ కుటుంబం మంత్రి జగదీశ్వర్ రెడ్డి కుటుంబాల రాష్ట్ర అభివృద్ధి ఫలాలను అనుభవిస్తున్నారని నిరుపేదలు మరింత నిరుపేదలుగా మారి ఆత్మహత్యల శరణ్యంగా మారుతున్నాయి అన్నారు. జిల్లా కేంద్రంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నూతన కలెక్టరేట్ పాత మెయిన్ రోడ్డు సద్దుల చెరువు మినీ ట్యాంక్ వంటి అనేక అభివృద్ధి పనులు తలపిస్తూ పనుల పురోగతి లేదని తెలిపారు మంత్రి జగదీశ్వర్ రెడ్డి తన క్యాంపు కార్యాలయాన్ని రెండు కోట్ల రూపాయలతో నెలల్లో పూర్తి పూర్తి చేసుకున్నారని ఆరోపించారు తాను అనుభవించడానికి మంత్రి క్యాంప్ కార్యాలయం పై ఉన్న దృష్టి ప్రజలు నివసించడానికి డబల్ బెడ్ రూమ్ ఎందుకు నిర్మించి పంపిణీ చేయడం లేదు ప్రజలకు తెలపాలన్నారు. మంత్రి జగదీశ్వర్ రెడ్డి కి వచ్చే ఎన్నికల్లో ఓటమి ఖాయమని మంత్రి జగదీశ్వర్ రెడ్డిని తన సొంత ఊరికి పంపడానికి ప్రజలు సిద్ధమయ్యారన్నారు. కాంగ్రెస్ పార్టీ పాదయాత్ర చేపట్టిన వార్డులలో ఊట ఊటిన దొమలకు ఫాగింగ్ చేస్తున్నారని మురికి కాలువలు చెత్తాచెదాలను తొలగిస్తున్నారని ప్రజలు తనకు వివరించారని ప్రజల కోసం అవసరమైతే ఎన్ని రోజులైనా పాదయాత్రకు సిద్ధమన్నారు . సూర్యాపేట శివారు ప్రాంతాలైన ఆరో వార్డు



మరియు 18 వ వార్డులో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో మంత్రి జగదీశ్వర్ రెడ్డి విఫలమయ్యారు. 18 వ వార్డులో సుందరయ్య నగర్ లో దాదాపుగా 200 మంది పేదలు ఇండ్ల పట్టాలు లేక చాలా ఇబ్బంది పడుతున్నారు. తక్షణమే సుందరయ్య నగర్ పేదలకు పట్టాలు మరియు మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నాము అన్నారు.

## ఏబివిపి ఆద్వర్యంలో ధర్నా



*భువనగిరి, డిసెంబర్ 01 ప్రభాతవార్త :*

ప్రభుత్వం నిర ్ణయించిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫీజులు అధికంగా వసూళ్లు చేస్తున్న వివిద కళాశాలల్లో గురువారం అఖిలభారతీయ విద్యార్థి పరిషత్ ఆద్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా విభాగ్ కన్వీనర్ సుర్వి మణికంఠ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అనేకమంది విద్యార్థులు స్కాలర్‌షిప్ మీద ఆదారపడి చదువుతుంటే ప్రయివేట్, కార్పొరేట్ కళాశాలలు మాత్రం పేద విద్యార్థుల నుండి రూ.500 ఉన్న ఇంటర్మీడియట్ పరిక్షా ఫీజు రూ.2000 వసూళ్లు చేస్తున్నారని కళాశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విబాగ్ ఎస్ఎఫ్‌డి కన్వీనర్ సామల సాయి, శివకుమార్, భరత్, మల్లికార్జున్, మణికంఠ, గణేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణి

*మోటకొండూర్, డిసెంబర్ 01 ప్రభాతవార్త :*

మండల కేంద్రంలోని బస్‌రిజిస్ట్రార్ తహాశీల్దార్ కార్యాలయం ఆవరణలో లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను జడ్పిటిసి పల్లా వెంకట్‌రెడ్డి, ఎంపిపి పైళ్ళ ఇంధిరా సత్యనారాయణరెడ్డి, సర్పంచ్ వడ్డెబోయిన శ్రీలత గురువారం పంపిణి చేశారు. మండల పరిధిలోని కాటెపల్లి, కదిరేనిగూడెం, చాడ, నాంచారిపేట గ్రామాల్లోని 18 మంది లబ్దిదారులకు చెక్కులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి పన్నాల అంజిరెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు బొట్ల యాదయ్య, మండల కోఆప్షన్ సభ్యులు ఎండి.బురాన్, గ్రామ శాఖ అద్యక్షులు సుదీర్, పైళ్ల పాండురంగారెడ్డి, సిరబోయిన నర్సింహులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## తిరుపతయ్య మృతి టిఆర్ఎస్‌కు తీరనిలోటు : ఎమ్మెల్యే

*డిండి, డిసెంబర్ 1 ప్రభాతవార్త*



మండలంలోని సింగరాజుపల్లి గ్రామానికి చెందిన శ్రీపతి తిరపతయ్య మృతి బాధాకరం అని టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.గురువారం తిరపతయ్య మృత దేహానికి ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పూలమాల వేసి నివా ళుల ర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరపతయ్య మృతి పార్టీకి లోటన్నారు. అనంతరం కుటుంబ సబ్యులను పరామర్శించారు. ఆ యన వెంట సర్పంచి పొలగోని రవీందర్‌రావు,ఉపసర్పంచి లక్ష్మి,నక్క జం గయ్య, రామకృష్ణ,హన్మంత్, బాబు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు దేవరకొండలో సీజ్ చేయబడిన వాహనాల వేలం

*డిండి, డిసెంబర్ 1 ప్రభాతవార్త*

జిల్లాట ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సూపరింటెండెంట్ ఆదేశాల మేరకు శుక్రవారం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ దేవరకొండ నందు వివిధ కేసులలో సీజ్ చేయబడిన 8 ద్విచక్ర వాహనాలు, 5 మూడు చక్రాల వాహనాలు, 5 నాలుగు చక్రాల వాహనాలను వేలం పాటు వేయనున్నట్లు ఎక్సైజ్‌శాఖ ఇన్‌స్పెక్టర్ వెంకటేష్ తెలిపారు. ఆసక్తి ఉన్న వారు వేలంపాటలో పాల్గొనేందుకు దేవరకొండ యందు ద్విచక్ర వాహనాలకు రూ.పదివేలు, మూడు,నాలుగు చక్రల వాహనాలకు రూ. 30వేలు డిపాజిట్ చేసి తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఇట్టి వేలం పాట యందు ఎలాంటి వాహనం కొనని ఎడల, డిపాజిట్ తిరిగి ఇవ్వడం జరుగుతుందన్నారు. కావున ఇట్టి వాహన వేలం పాట యందు ఆసక్తి గల వారు శుక్రవారం ఉదయం 8గంటలకు హాజరై తమ పేరు, నమోదు చేసుకోవాలని తెలిపారు.

## ఘనంగా కానిస్టేబుల్ కృష్ణయ్య వర్ధంతి

*నల్లగొండ టౌన్, డిసెంబర్ 1 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తన ప్రాణాలను పణంగా పెట్టి వీరమరణం పొందిన కానిస్టేబుల్ కృష్ణయ్య వర్ధంతిని గురువారం స్థానిక క్లాక్ టవర్ సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్‌టిపి నియోజకవర్గ నాయకులు పర్వతం వేణు మాట్లాడుతూ ఎందరో అమరవీరుల త్యాగ ఫలితమే నేటి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రమన్నారు. తెలంగాణ కోసం ఆత్మబలిదానానికి పాల్పడిన కానిస్టేబుల్ కృష్ణయ్య ఆశయాల కోసం అహర్నిశలు కృషి చేయాలన్నారు. తెలంగాణ తొలి అమరుడు శ్రీకాంతాచారి వర్ధంతిని ప్రభుత ్వం అధికారకంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు శ్రీరాములుచారి, కొల్లోజు వినోద్, గుంటోజు శ్రీనివాస్, పగిడిపాల జనార్ధన్, కట్ట రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆర్థిక సహాయం

*నల్లగొండ టౌన్, డిసెంబర్ 1 ప్రభాతవార్త*

పట్టణంలోని 36వ వార్డు ఉస్మాన్‌పురకు చెందిన దివ్యాంగురాలు పేద ముస్లిం యువతి వివాహ విషయం గురించి తెలుసుకున్న భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి గురువారం పెళ్లి ఖర్చుల నిమిత్తం రూ. 50 వేలను ఆర్థిక సహాయంగా అందజేశారు. తమ కూతురి వివాహానికి సహాయ సహకారాలు అందజేసిన ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.